కంబాలకొండలో నిర్మాణమవుతున్న క్యాంటీన్, డెక్



కంబాలకొండలో నగర వనం

- రూ.1.4 కోట్లతో అభివృద్ధి
- గెస్ట్ హౌస్, యాంఫీ థియేటర్, యోగా హాలు ఆధునికీకరణ
- విశాలంగా క్యాంటీన్, రెండుచోట్ల డెక్‌లు
- సందర్శకుల కోసం వాకింగ్ ట్రాక్
- వచ్చే నెల 30న ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ చేతులమీదుగా ప్రారంభం

విశాఖపట్నం/ఆరిలోవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):

కంబాలకొండలో రూ.1.4 కోట్లతో నగర వనం ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పటికే ఉన్న వసతులకు అదనంగా మరికొన్నింటిని సమకూర్చుతున్నారు. శిథిలావస్థకు చేరిన అతిథి గృహాలు, యాంఫీ థియేటర్, యోగా సెంటర్‌లను ఆధునికీకరిస్తున్నారు. నగర వనాన్ని వచ్చే నెల 30వ తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించనున్నారు. ఆలోగా పనులు పూర్తిచేయాలని అటవీ శాఖ అధికారులు నిర్ణయించారు.

నగర వాసులకు ఆటవిడుపు కోసం వనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు నిధులు మంజూరు చేసింది. నగరంలో జంతు ప్రదర్శనశాలకు ఎదురుగా ఉన్న కంబాలకొండలో ఇప్పటికే పలు వసతులు ఉన్నాయి. సందర్శకులు



పర్యాటకులు సేదదీరేందుకు నిర్మాణమవుతున్న గెస్ట్‌హౌస్

సేదతీరేందుకు వీలుగా ఉన్న వసతులను విస్తరించడం/ఆధునికీకరించడం, కొత్తగా కొన్నింటిని నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం చేస్తారు. గతంలో ఉన్న క్యాంటీన్‌ను పూర్తిగా తొలగించి దాని స్థానంలో విశాలంగా గడ్డి, తాటిదూలాలతో కొత్తది నిర్మించారు. దీనికి రూ.3.5 లక్షలు కేటాయించారు. దానికి ఆనుకుని శిథిలావస్థకు చేరిన యాంఫీ థియేటర్‌ను సుమారు రూ.3 లక్షలతో

... మిగతా 6వ పేజీలో

రోడ్డుపైనే దుకాణం

వ్యాపార కేంద్రాలుగా మారిన రహదారులు

- ఇరువైపులా ఆక్రమణలు
- కొంతమంది బడ్డీలు పెట్టి అద్దెకు ఇచ్చుకుంటున్న వైనం
- స్థానిక నాయకుల సహకారం
- రూ.10 వేలు తీసుకుని చూసీచూడనట్టు వదిలేస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది
- ఎన్‌ఓసీ ఇచ్చేస్తున్న జీవీఎంసీ
- అది చూపించి కరెంట్ కనెక్షన్ తీసుకుంటున్న ఆక్రమణదారులు
- రాబోయే రోజుల్లో తొలగించాలన్నా కష్టమే...

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరంలో రహదారులన్నీ ఆక్రమణల కారణంగా కుంచించుకుపోతున్నాయి. జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏలు ట్రాఫిక్, జనాభాను దృష్టిలో ఉంచుకొని కొత్త రహదారులు నిర్మించినా, ఉన్న రహదారులను విస్తరించినా వారం రోజుల్లో ఆ మార్గాల్లో రెండు వైపులా దుకాణాలు వెలిసిపోతున్నాయి. ఉపాధి కోసం దుకాణాలు పెట్టుకుంటున్నామని వారు చెబుతున్నా ఈ పేరుతో పెద్ద పెద్ద వ్యాపారాలు జరుగుతున్నాయి. ఇలా కొందరు బడ్డీలు పెట్టి అద్దెలకు ఇచ్చుకుంటున్నారు. వాటికి అనుమతుల పేరిట స్థానిక నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది అందినకాడికి దండుకుంటున్నారు. ఈ దుకాణాల్లో గతంలో టీ, టిఫిన్లు, సిగరెట్లు, కిళ్లీలు వంటివి విక్రయిస్తుండేవారు. ఇప్పుడు ఏకంగా పాలు, మాంసం, వస్త్ర విక్రయాలు కూడా సాగుతున్నాయి.

రహదారులపై ఒకే వ్యాపారి మూడు, నాలుగు బండ్లు పెట్టి భారీ వ్యాపారాలు నడుపుతున్నారు. ఈ దుకాణాల వద్దకు వచ్చేవారు రోడ్డుపైనే వాహనాలు ఆపుతుండడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ సాఫీగా సాగడానికి రహదారులను విస్తరిస్తుంటే..వాటిని ఆక్రమించుకోవడం జన్మహక్కులా కొందరు భావిస్తున్నారు. వాటిని ఆదిలోనే గుర్తించి తొలగించాల్సిన బాధ్యత సచివాలయంలోని టౌన్ ప్లానింగ్ సిబ్బందిది. కానీ వారు రూ.5 వేలు నుంచి రూ.పది వేలు తీసుకొని చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో స్థానిక నాయకులు సహకరిస్తున్నారు. ఈ దుకాణాల సంస్కృతి రోజురోజుకూ విస్తృతం అవుతోంది. ఎండాడలో జాతీయ రహదారి నుంచి బీచ్ రోడ్డుకు వెళ్లే శ్రీరామ్ ప్రాపర్టీస్ మార్గంలో కూడా ఈ దుకాణాలు ముందుగానే పెట్టేసి ఆక్రమించడానికి యత్నిస్తున్నారు. ఎక్కడ కొత్త రోడ్డు వేస్తే అక్కడ వాలిపోతున్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు అసలు స్పందించడం లేదు.



చినవాల్తేరు మానసిక రోగుల ఆస్పత్రి వద్ద ఫుట్‌పాత్‌పై దుకాణాలు



బీచ్‌రోడ్డు కామత్ హోటల్ వద్ద ఫుట్‌పాత్‌పైనే కారు మరమ్మతులు

ఎన్‌ఓసీలే ఇస్తున్నారు

రోడ్డుపక్కన దుకాణాల ఏర్పాటుకు జీవీఎంసీ సిబ్బంది నిరభ్యంతర ధ్రువపత్రాలు (ఎన్‌ఓసీ) ఇస్తున్నారు. వాటిని చూపించి ఆక్రమణదారులు రెండు రోజుల్లోనే విద్యుత్ కనెక్షన్ పొందుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేసి...గట్టిగా ప్రశ్నిస్తే కరెంట్ కనెక్షన్ తొలగిస్తే గానీ దుకాణం తీయలేమని జీవీఎంసీ సిబ్బంది చెబుతున్నారు. దీనిపై విద్యుత్ సిబ్బందిని ప్రశ్నిస్తే...డిమాలిషన్ నోటీస్ జీవీఎంసీ సిబ్బంది ఇస్తే తాము కరెంట్ కనెక్షన్ తొలగిస్తామని చెబుతున్నారు. చివరకు ఇరు శాఖలు ఒకరిపై మరొకరు నెపం పెట్టి ఆక్రమణల జోలికి వెళ్లడం లేదు.



అక్కయ్యపాలెం హైవే సమీపంలోని నరసింహనగర్‌లో రోడ్డుపై కొత్తగా వెలసిన దుకాణాలు

అదే ట్రేడ్ లైసెన్సా?, ఆక్రమణ పన్నా?

రోడ్డు పక్కన పెట్టుకున్న దుకాణానికి కరెంట్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే...స్థల యజమాని నుంచి ఎన్‌ఓసీ తేవాలని విద్యుత్ శాఖ సిబ్బంది చెబుతున్నారు. ఇదే మాట జీవీఎంసీ సిబ్బందికి చెబితే.. రహదారుల పక్కన స్థలం మాదే కాబట్టి.. మేము ఇస్తాం అంటూ 'ఎన్‌ఓసీ' ఇచ్చేస్తున్నారు. దీనికి డబ్బులు తీసుకుంటున్నారు. ఆ ఎన్‌ఓసీతో విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళితే... దుకాణదారుడి వద్ద 'అఫిడవిట్' తీసుకుంటున్నారు. ఎప్పుడైనా ఆ స్థలంపై అభ్యంతరాలు వస్తే కరెంట్ కనెక్షన్ తొలగిస్తే అడ్డుకోనని అందులో సంతకం చేయించుకుంటున్నారు. అసలు ఎన్‌ఓసీ ఎలా ఇస్తారని జోనల్ అధికారులను ప్రశ్నిస్తే... అది ఎన్‌ఓసీ కాదని బుకాయిస్తున్నారు. స్థలాన్ని ఆక్రమించినందుకు పన్ను కాగితం అని తప్పించుకుంటున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది మాత్రం దానిని ఎన్‌ఓసీనే అంటున్నారు.

తొలగింపునకు నోటీసులు ఇవ్వడానికి వెనుకంజ

కొన్ని ప్రాంతాల్లో ఈ దుకాణాల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తే వాటిని తొలగించడానికి పారిశుధ్య సిబ్బంది ముందుకు వస్తున్నారు గానీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. కరెంట్ కనెక్షన్ తొలగిస్తే తాము వచ్చి దుకాణాలు తీస్తామని చెబుతున్నారు. అయితే జీవీఎంసీ అధికారులే ఇలాంటి

... మిగతా 6వ పేజీలో

పలు రైళ్లు రద్దు

- మరికొన్ని దారిమళ్లింపు
- ఇంకొన్ని రీషెడ్యూల్
- జాబితాలో ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్, ఈస్ట్ కోస్ట్, కోణార్క్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఖమ్మం స్టేషన్ వద్ద నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు జరుగుతున్నందున కొన్ని రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశామని, మరికొన్నింటిని మళ్లించామని, ఇంకొన్నింటిని రీ షెడ్యూల్ చేశామని వాల్తేరు డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ పేర్కొన్నారు.

రద్దయిన రైళ్లు:

విశాఖ-ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (18519) రైలు ఈ నెల 10 నుంచి 20 వరకు, తిరుగు ప్రయాణంలో 12 నుంచి 22 వరకు రద్దు చేశారు. టాటానగర్-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను (18111) ఈ నెల 13న, తిరుగు ప్రయాణంలో (18112) 9, 16 తేదీల్లో రద్దు చేసినట్టు ప్రకటించారు.

మళ్లింపు మార్గంలో...

షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ (18045), తిరుగు ప్రయాణంలో (18046) ఈ నెల 17 నుంచి 20 వరకూ విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లకు ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, కాజీపేట స్టేషన్లలో హాల్ట్ ఉండదు. అలాగే ముంబై-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11019), తిరుగు ప్రయాణంలో (11020) రైళ్లు ఈ నెల 17 నుంచి 19 వరకు విజయవాడ, గుంటూరు, సికింద్రాబాద్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లకు కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం స్టేషన్లలో హాల్ట్ ఉండదు. షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (22849) ఈ నెల 19న విశాఖ, విజయవాడ, గుంటూరు మీదుగా నడుస్తుంది.

రీ షెడ్యూల్

20833 నంబరు గల విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 20 తేదీల్లో ఉదయం 7 గంటలకు బయలుదేరే విధంగా, తిరుగు ప్రయాణంలో 20834 నంబరు గల సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 19, 20 తేదీల్లో సాయంత్రం 4.15 గంటలకు బయలుదేరే విధంగా రీ షెడ్యూల్ చేశారు.

పిల్లల్లో మానసిక సమస్యలు!

- గతంతో పోలిస్తే గణనీయంగా పెరుగుదల



- 8వ పేజీలో

పుట్టగొడుగుల్లా ఆయుర్వేద దుకాణాలు

- హోమియో మెడికల్ షాపులు కూడా...
- అనుమతులు లేకుండానే ఏర్పాటు
- ఇష్టారాజ్యంగా విక్రయాలు
- పర్యవేక్షించని ఆయుష్ అధికారులు
- జిల్లాలో ఒక్క డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కూడా లేని వైనం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)



ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన మందుల దుకాణాలు జిల్లాలో ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయి. అయితే, వాటిలో అనుమతులు లేనివి మూడొంతులకు పైగా ఉంటున్నాయి. ఆయుష్ శాఖ నుంచి తగిన అనుమతులు తీసుకోకుండా పలువురు మెడికల్ స్టోర్స్ ఏర్పాటుచేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఆయుర్వేద మెడికల్ దుకాణాలు సుమారు 150 వరకూ ఉండగా, అందులో లైసెన్స్ పొందినవి కేవలం 30 మాత్రమే. హోమియో, ఆయుర్వేద వైద్య కేంద్రాల్లో అందుతున్న సేవలపైగానీ, దుకాణాల ఏర్పాటు, నిర్వహణ, మందుల నాణ్యత వంటి అంశాలను పర్యవేక్షించేవారు లేకపోవడంతో ఎవరికివారు ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారు. అనేకచోట్ల మందులకు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. అడిగితే...'నచ్చితే కొనండి...లేదంటూ లేదు' అంటూ స్టోర్స్ నిర్వాహకులు సమాధానం చెబుతున్నారు.

రెండు రకాలైన అనుమతులు

ఆయుర్వేద, సిద్ధ, యునాని వైద్యానికి సంబంధించిన మందులు విక్రయించేందుకు ఒక రకమైన అనుమతి ఇస్తారు. హోమియో మందులు మాత్రమే విక్రయించేందుకు మరో రకమైన అనుమతి ఇస్తారు. ఈ రెండు కేటగిరీలకు సంబంధించి అనుమతులను తీసుకునే స్టోర్స్‌లో వాటికి సంబంధించిన

... మిగతా 6వ పేజీలో

ఏయూకు పీజీ ఈసెట్, ఐసెట్ నిర్వహణ బాధ్యతలు

- కన్వీనర్లుగా ప్రొఫెసర్ మల్లికార్జునరావు, ప్రొఫెసర్ శశి



ప్రొఫెసర్ పి.మల్లికార్జునరావు



ప్రొఫెసర్ ఎం.శశి

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):

వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్షలు నిర్వహించే బాధ్యతను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉన్నత విద్యామండలి అప్పగించింది. ఇంజనీరింగ్‌లో పీజీ ప్రవేశాలకు పీజీఈసెట్, ఎంబీఏ/ఎంసీఏ ప్రవేశాల కోసం ఐసెట్‌ను ఏయూ నిర్వహించనున్నది. ఏపీపీజీ ఈసెట్ కన్వీనర్‌గా ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ పి.మల్లికార్జునరావు, ఐసెట్ కన్వీనర్‌గా కంప్యూటర్స్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎం.శశి నియమితులయ్యారు.

తాబేళ్ల గుడ్లకు కొరవడిన రక్షణ

- తీరంలో సేకరించిన గుడ్లు పొదిగించేందుకు గత ఏడాది ఆర్కే బీచ్, సాగర్‌నగర్, చేపలుప్పాడ, పెద నాగమయ్యపాలెం ప్రాంతాల్లో హేచరీలు
- ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో ఈ సంవత్సరం ఒక్కచోట మాత్రమే ఏర్పాటు
- బీచ్ వాచర్స్‌కు గౌరవ వేతనాలు కూడా పెండింగ్
- అటవీ శాఖ ప్రతిపాదనలు పంపుతున్నా స్థానికంగా దాతలను చూసుకోవాలని ప్రభుత్వం సూచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):

సముద్ర తాబేళ్లు పెట్టిన గుడ్ల రక్షణకు నిధుల కొరత ఏర్పడింది. దీంతో ఈ ఏడాది తీరంలో తగినన్ని హేచరీస్‌లు ఏర్పాటుచేయలేని పరిస్థితి వచ్చింది. గత ఏడాది నాలుగు చోట్ల హేచరీల నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేస్తే...అందులో రూ.మూడు లక్షల బిల్లులు ఇంతవరకూ మంజూరుచేయలేదు. దీంతో ఈ ఏడాది నాలుగుచోట్ల కాకుండా ఒక్క సాగర్‌నగర్‌లో మాత్రమే హేచరీ నిర్మించారు. మిగిలిన మూడు ప్రాంతాల నుంచి గుడ్లు సేకరించి సాగర్‌నగర్‌లోని హేచరీస్‌కు తరలిస్తున్నారు. ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి మండలం పెదనాగమయ్యపాలెం వరకూ ఏటా జనవరి-ఏప్రిల్ మధ్య తీరానికి సముద్ర తాబేళ్లు గుడ్లు పెట్టేందుకు వస్తుంటాయి. రాత్రి పది నుంచి తెల్లవారుజామున నాలుగు గంటల మధ్య తీరానికి వచ్చి ఇసుకలో గుడ్లు పెట్టి వాటిని కప్పేసి తిరిగి సముద్రంలోకి వెళ్లిపోతాయి. గతంలో సందర్శకుల తాకిడి తక్కువగా ఉండడంతో గుడ్లకు ఇబ్బంది ఉండేది కాదు. గుడ్డు సగటున 40 నుంచి 45 రోజుల్లో పొదిగి పిల్లగా మారుతుంది. పిల్ల అయిన వెంటనే సముద్రంలోకి వెళ్లిపోతుంది. అయితే సందర్శకులు పెరగడం, ఇతరత్రా కారణాలతో తాబేళ్ల గుడ్లకు రక్షణ కరువైంది. ఎక్కువగా కుక్కలు, ఇతర జంతువులు

... మిగతా 6వ పేజీలో



సాగర్‌నగర్ తీరంలో సముద్ర తాబేళ్లు గుడ్లు పొదిగేందుకు ఏర్పాటు చేసిన హేచరీ

ఆంధ్రజ్యోతి

కార్ అండ్ బైక్ రేస్



ఫిబ్రవరి నెల కూపన్ నంబర్ - 1

పాఠకుని పూర్తి పేరు : ....

డోర్ నెంబరు : ....

వీధి పేరు : ....

గ్రామం / పట్టణం : ....

మండలం : ....

జిల్లా : ....

పోస్టల్ పిన్‌కోడ్ : ....

ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది ఫిబ్రవరి నెల మొదటి కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.

నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.

* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.



కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి కార్యాలయం, పోర్టు హాస్పటల్ ఎదురుగా, NH-16, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016

సెల్ : 9985411633, 9985411029

అప్పన్నకు స్వర్ణ తులసీ దళార్చన

సింహాచలం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామికి వైభవంగా స్వర్ణ తులసీ దళార్చన నిర్వహించారు. ప్రతినెలా రెండు పక్షాల ఏకాదశి రోజున ఆర్జిత సేవగా చేసే స్వర్ణతులసీ దళార్చనలో భాగంగా శనివారం వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు యథావిధిగా పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో సంకల్పించి శాస్త్రీయ విధానంలో పూజాది కార్యక్రమాలను చేపట్టి నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ స్వర్ణ తులసీ దళాలతో స్వామివారికి అర్చించారు. భక్తులకు వేదాశీర్వచనాలు, శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ.1,00,116 విరాళం


దేవస్థానం అధికారులకు చెక్కు అందజేస్తున్న గూడపాటి వెంకటేశ్వరరావు

సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి నగరానికి చెందిన గూడపాటి వెంకటేశ్వరరావు రూ.1,00,116ను విరాళంగా అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును దేవాలయ ప్రజా సంబంధాల విభాగం ఏఈవో వి.రాంబాబు, పర్యవేక్షణాధికారి పి.పద్మనాభరాజు (విక్రమ్)లకు అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అంతరాలయ దర్శనం కల్పించి, శేషవస్త్రాలతో సత్కరించి వేదాశీర్వచనాలను అందజేశారు.

మోదీ పాలనకు నిదర్శనం ఢిల్లీలో బీజేపీ విజయం

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ప్రధాని మోదీ పాలన పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిన ఆప్ అధినేత కేజ్రీవాల్ సైతం ఓటమి చెందడం ఆ పార్టీపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను తెలియజేస్తుందన్నారు. ఢిల్లీలోని తెలుగు ప్రజలు నివసించే ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు చేసిన ప్రచారం అద్భుతమైన ఫలితాలనిచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

తుది దశకు అనంతుని ఘాట్ రోడ్డు నిర్మాణం

గిరిపై ప్రారంభమైన బీటీ రహదారి పనులు


అనంతుని గిరిపైకి తారురోడ్డు వేస్తున్న దృశ్యం

పద్మనాభం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అనంతపద్మనాభుడు వెలసిన గిరిపైకి నిర్మిస్తున్న ఘాట్‌రోడ్డులో బీటీ రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. కొండపై భాగం నుంచి తారు రోడ్డు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే సుమారు నాలుగు కిలోమీటర్ల నిడివి గల రోడ్డులో రెండు కిలోమీటర్ల రహదారి పనులు పూర్తయ్యాయి. రూ.4.60 కోట్ల పీఆర్‌ఈడీ నిధులతో నిర్మిస్తున్న ఈ రోడ్డు నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అనంతుడిని దర్శించుకునేందుకు భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సుమారు రెండు దశాబ్దాల క్రితం నాటి పీఆర్ ఏఈ రాచకొండ కృష్ణకుమార్ అనంతుని ఘాట్‌రోడ్డుకు రూపొందించిన ప్రణాళికకు అప్పటి భీమిలి ఎమ్మెల్యే కర్రి సీతారామ్ నిధులు మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుట్టించారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రస్తుత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుల హయాంలో అనేక దశలలో నిధులు మంజూరవ్వడంతో ఇన్నేళ్లకు రోడ్డు నిర్మాణం పూర్తయ్యే దశకు వచ్చింది. ఈ రోడ్డు నిర్మాణంతో పాటు రెయిలింగ్ పనులు కూర్తయితే అనంతుని గిరి నూతన శోభను సంతరించుకుంటుంది.

బడ్జెట్‌పై 'గీతం'లో నిపుణుల చర్చ


కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చిస్తున్న నిపుణులు

సాగర్‌నగర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గీతం బిజినెస్ స్కూల్ రుషికొండలో శనివారం జరిగిన సమావేశంలో పలువురు నిపుణులు పాల్గొని కేంద్ర బడ్జెట్ ప్రైవేటు రంగ పెట్టుబడులు, సమగ్ర అభివృద్ధిపై ఎలా ప్రభావం చూపుతుందో చర్చించారు. దీర్ఘకాలిక పారిశ్రామిక వృద్ధి, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు, పరిశోధన, అభివృద్ధి, మూలధన వస్తువులపై ఎక్కువ దృష్టి పెట్టడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి ఊతం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు విశాఖపట్నం పోర్టు చీఫ్ అకౌంటింగ్ ఆఫీసర్ శరగడం శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు డ్యూటీ వ్యత్యాసాలను తగ్గించి దేశీయ తయారీదారులను ప్రోత్సహించడంతో పాటు దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గిస్తాయన్నారు. సింబియోసిస్ టెక్నాలజీస్ సీఈవో నరేశ్‌కుమార్ ఒరుగంటి మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈలకు ఉన్న గ్యారంటీ పరిమితిని రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడం వల్ల వచ్చే ఐదేళ్లలో అదనంగా రూ1.5 లక్షల కోట్ల మేర రుణాలు లభిస్తాయన్నారు. స్టీల్ సిటీ ఎండీ డాక్టర్ సతీశ్‌కుమార్ ఆర్య మాట్లాడుతూ ఆదాయపన్ను మినహాయింపులు , మౌలిక వసతులపై పెట్టుబడులు దేశీయ డిమాండ్‌ను పెంచి పెట్టుబడులను ఆకర్షిస్తాయన్నారు. ఐఐఎం విశాఖ ప్రొఫెసర్ డాక్టర్ కల్యాణ్ కొలుకులూరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 50 లక్షల అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు వంటి వాటికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. అలాగే ఆర్థిక నిపుణుడు టి.శ్రీకాంత్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ అవినాశ్‌కుమార్, గీతం అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగాధిపతి డాక్టర్ జేవీవీకే కస్తూ, గీతం అంతర్జాతీయ వ్యాపార విభాగ సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ రాధా రఘురామపాత్రుని, తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి వార్షిక తిరు కల్యాణోత్సవం


తాళిబొట్లను చూపుతున్న అర్చకులు

సింహాచలం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయంలో కొలువుదీరిన పద్మావతి అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక తిరుకల్యాణోత్సవాన్ని శనివారం రాత్రి పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం దివిలోని దేవతలను భువిలో జరుగుతున్న వెంకన్న తిరుకల్యాణోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణ జరిపారు. సాయంత్రం ఉత్సవమూర్తిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి పల్లకీలో మాడవీధుల్లో ఊరేగించారు. దారిపొడవునా భక్తులు స్వామివారికి భక్తితో కొబ్బరికాయలు, ఫలాలు సమర్పించి స్వాగతించారు. అనంతరం రాత్రి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను అధిష్ఠింపజేసి స్థానాచార్యులు డాక్టర్ టీపీ రాజగోపాల్ పర్యవేక్షణలో స్వామివారి కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. అనంతరం మంత్ర పుష్పం, కర్పూర నీరాజనాలిచ్చాక భక్తులకు కల్యాణ అక్షితలు, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

'గాదె'కు బహుజన టీచర్స్ అసోసియేషన్ మద్దతు

కొమ్మాది, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసులనాయడుకు బహుజన టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఉత్తరాంధ్ర జిల్లాల బీటీఏ సమన్వయకర్త గండి ప్రకాశ్‌బాబు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు శ్రీనివాసులనాయుడుకు మద్దతిస్తున్నట్టు పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

భీమునిపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): బీచ్ రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఆలయ ధర్మకర్త బి.బాలకృష్ణ (పాండే) ఆధ్వర్యంలో పురోహితులు కిరణ్‌కుమార్ శర్మ వేదోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రముఖులు ఎం.షణ్ముఖరావు,గురుస్వామి బదిరి నారాయణమూర్తి, ముత్తంశెట్టి మహేశ్, గంటా నూకరాజు,జి.నరేంద్రకుమార్, మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి మంచి స్పందన

భీమునిపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక సన్ స్కూల్ ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా నేత్ర వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. భీమిలి నీడీ వెల్ఫేర్ అసోషియేషన్, సన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి నిర్వాహకులు సహకారాన్ని అందించారు. శిబిరంలో 159 మందికి నేత్ర పరీక్షలు చేసి 55 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. 37 మందికి కళ్లజోళ్లు అవసరమని, త్వరలో వాటిని అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, నేత్ర వైద్యులు రుచిత, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ఆనందపురం ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తర్లువాడలో దివంగత మజ్జి అప్పారావు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన సోదరుడు మజ్జి వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండపం ప్రారంభం

సాగర్‌నగర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): సాగరేశ్వరాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పూజాది కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మండపంతో పాటు నిర్మించిన వాణిజ్య సముదాయం వల్ల వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం చేపట్టిన అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

వెల్లంకిలో బీజేపీ సంబరాలు

ఆనందపురం ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో మండలంలోని వెల్లంకిలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పీవీవీ ప్రసాదరావు పట్నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనకు ప్రజలు ఆకర్షితులై బీజేపీకి పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.విజయ, యీసాల రామునాయుడు, బోర శ్రీను, పి.జీవన్ సంతోశ్, ఎం.బుజ్జి, కేవీవీ కృష్ణారావు, చైతన్య వర్మ పాల్గొన్నారు.

రైల్వే జోన్ పట్ల సీపీఐ హర్షం

తగరపువలస, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశాఖ రైల్వే జోన్‌ను ప్రకటించడం పట్ల సీపీఐ భీమిలి ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మెయిన్ రోడ్డులో గల సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూసిన కల నెరవేరిందన్నారు. జోన్‌తో పాటు విశాఖకు సమీపంలో ఉన్న కొత్తవలస, ఇతర రైల్వే స్టేషన్లను కూడా విశాఖ జోన్‌లో ఉంటేనే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

కంబాలకొండలో నగర వనం

... 5వ పేజీ తరువాయి

ఆధునికీకరిస్తున్నారు. క్యాంటీన్, యాంఫీ థియేటర్ మధ్య రూ.2.5 లక్షలతో సుమారు 10 అడుగుల ఎత్తులో చెక్కతో డెక్ నిర్మిస్తున్నారు. అలాగే బోటు షికారు సౌకర్యం ఉన్న దేగలగెడ్డ రిజర్వాయర్‌కు ఆనుకుని ఇనుముతో నిర్మించిన డెక్ పాడైవడంతో దానికి సమీపంలో రూ.3.5 లక్షలతో చెక్కతో 15 అడుగుల ఎత్తులో కొత్తది నిర్మిస్తున్నారు. దానిపై నుంచి కంబాలకొండలో చాలా వరకు ప్రాంతం, చుట్టూ ఉన్న కొండలు కనిపిస్తాయి.

అదేవిధంగా క్యాంటీన్‌కు కొద్దిదూరంలో గల గెస్ట్‌హస్‌ను రూ.15 లక్షలతో ఆధునికీకరిస్తున్నారు. గెస్ట్ హౌస్‌లో ఏసీ, ఇతర సదుపాయాలు కల్పించనున్నారు. సందర్శకులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వినియోగించుకునేలా అద్దెకు ఇస్తారు. దేగలగెడ్డ రిజర్వాయర్‌కు ఆనుకుని రెండుచోట్ల గడ్డితో పగోడాలు ఏర్పాటుచేశారు. రిజర్వాయర్‌కు ఆనుకుని సుమారు అర కిలోమీటరు పొడవునా రెండు మీటర్ల వెడల్పుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నారు. గతంలో ఉన్న యోగా సెంటర్‌ను రూ.ఐదు లక్షలతో ఆధునికీకరిస్తున్నారు.

జాతీయ రహదారి నుంచి కంబాలకొండ వెళ్లి, తిరిగి బయటకు వచ్చే క్రమంలో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కంబాలకొండ నుంచి నేరుగా జాతీయ రహదారి వైపు రాకుండా హైవేకు సమాంతరంగా కంబాలకొండలోనే ఒక రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించి జూ ప్రధాన గేటు ఎదురుగా హైవేపైకి చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా శనివారం అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ శాస్త్రి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కోటేశ్వరరావులు కంబాలకొండలో పనులు పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అప్పన్న సన్నిధిలో వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు

సింహాచలం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పుణ్యఫలదాయినిగా ప్రఖ్యాతి చెందిన భీష్మఏకాదశిని పురస్కరించుకుని వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శనివారం జరిగిన పలు ఆర్జిత సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. స్వామివారికి గరుడసేవ, ఆర్జిత నిత్యకల్యాణం, లక్ష్మీనారాయణుల వ్రతాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో పూజల్లో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పించి కల్యాణ క్రతువును జరిపి తరువాత గరుడ వాహనంపై ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని అధిష్ఠింపజేసి సేవలు జరిపారు. ప్రత్యేక మండపంలో లక్ష్మీనారాయణ వ్రతాలు చేశారు. పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులకు అన్నప్రాశనలు జరిపారు.


సింహాచలేశునికి గరుడసేవ


నిత్యకల్యాణం జరిపిస్తున్న వేద పండితులు



కిటకిటలాడిన వైష్ణవాలయాలు


పీఎంపాలెంలో స్వామికి ప్రత్యేక అలంకరణ


సాగర్‌నగర్‌లో శ్రీవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మధురవాడ/సాగర్‌నగర్/పద్మనాభం రూరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మధురవాడ పరిసరాల్లోని వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నగరంపాలెం రోడ్డులోని వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని పూలతో అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు, పూజలు చేశారు. మిథిలాపురి వుడాకాలనీలోని కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వైభవంగా పూజలు జరిగాయి. పీఎం పాలెం స్టేడియం సమీపంలో ఉన్న ఆలయం కూడా సందడిగా కనిపించింది. శ్రీమహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శ్రీవారి పాదాలకు భక్తులు ప్రణమిల్లి అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో భక్తులు ఆలపించిన అన్నమయ్య కీర్తనలు, కోలాటాలు అలరించాయి. పూజా కార్యక్రమాలను ఏఈఓ జగన్మోహనాచార్యులు పర్యవేక్షించారు. పద్మనాభం మండలం మద్ది గ్రామంలో పురాతన రమా సహిత వీరవెంకట సత్యనారాయణ స్వామి వారికి అఖండ పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామ పూజలు ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.



మహర్షులు నడయాడిన పుణ్యభూమి మనదేశం

అరణ్యకాండ విశేషాలు తెలిపిన ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు


సీతారాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

కొమ్మాది, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేవతలు సైతం ఈ దేశంలోని మహర్షుల వద్దకు వచ్చి సంభాషించేవారని, అంతటి తపశ్శక్తి సంపన్నులైన మహర్షులు ఉండటం వల్లనే ఈ దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఉపదేశించారు. గాయత్రి ఇంజనీరింగ్ మహిళా కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న 'సంపూర్ణ రామాయణం' ప్రవచనాలలో భాగంగా అరణ్యకాండలోని కీలక ఘట్టాలను శనివారం వివరించారు. అరణ్యవాసంలో రామలక్ష్మణులు విరాధుడు అనే రాక్షసుడ్ని మల్లయుద్ధంలో సంహరించడం, తద్వారా అతనికి కుబేరుడి వల్ల కలిగిన శాపం నుంచి విముక్తి కలగడం, అనంతరం శ్రీరాముడు అనేక మంది మహర్షులను కలవటం వంటి ఘట్టాలను వివరించారు. శ్రీరాముడు శరభంగ మహర్షిని కలవటానికి వెళ్లినప్పుడు ఆయన ఆశ్రమంలో దేవేంద్రుడు నేలకు తగలని దివ్యరథంపై ఉంటూ ఆ మహర్షితో సంభాషించడం, తరువాత సూతీక్ష్ణ మహర్షిని కలవగా ఆయన దండకారణ్యంలోని అనేకమందిని కలవమని శ్రీరాముడికి చెప్పడం, ఆయన అనేక సంవత్సరాల పాటు వారిని కలుస్తూ ఉండడం వంటి ఉదంతాలను వివరించారు. అరణ్యంలోని ఖరదూషణాది రాక్షసుల వల్ల తమ యజ్ఞ యాగాదులకు తపోభంగం కలుగుతుందని వారు శ్రీరాముడికి తెలపటం మహర్షులను రక్షిస్తానని శ్రీరాముడు వారికి మాట ఇవ్వడం వంటి ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మీ దేవాలయం ధర్మకర్త అన్నంరాజు సత్యనారాయణ, గాయత్రి విద్యాపరిషత్ కార్యదర్శి ఆచార్య సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా ఆయుర్వేద దుకాణాలు

... 5వ పేజీ తరువాయి

మందులు మాత్రమే విక్రయించాలి. ఏపీ ఆయుర్వేదిక్ అండ్ హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్-1956 ప్రకారం ఆయుష్ డిపార్టుమెంట్ ఆయుర్వేద మెడికల్ స్టోర్ ఏర్పాటుచేసేందుకు అనుమతి ఇస్తుంది. ఈ అనుమతి కోసం ఆంధ్ర బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. స్టోర్ ఏర్పాటుకు అనుమతి కావాలంటే సదరు దరఖాస్తుదారుడు పదో తరగతి పాస్ కావాలి. ఆరేళ్లపాటు అర్హుడైన ఆయుర్వేద వైద్యుడి వద్ద పనిచేసి ఉండాలి. దుకాణం ఏర్పాటుకు సంబంధించి స్థలం, ఇతర నిబంధనలు ఉంటాయి. హోమియో మెడికల్ స్టోర్ ఏర్పాటుకు డ్రగ్ అండ్ కాస్మోటిక్ యాక్ట్-1940...లైసెన్స్ రూల్-1945 ప్రకారం ఆయుష్ విభాగమే అనుమతి ఇస్తుంది. దుకాణం ఏర్పాటుచేయదలచుకున్నవారు హోమియో ఫార్మసిస్టు కోర్సు పూర్తిచేయాలి. వైద్యుడు కూడా పెట్టుకోవచ్చు. ఆయుర్వేద దుకాణాలను పర్యవేక్షించేందుకు జిల్లాకు కనీసం నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉండాలి. కానీ, రాష్ట్రవ్యాప్తంగా ఆయుర్వేద మెడికల్ స్టోర్స్ తనిఖీలు, ఫార్మాస్యూటికల్‌కంపెనీల్లో తయారయ్యే మందులను పర్యవేక్షించేందుకు ఒకే ఒక్క డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. దాంతో జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ఇక, హోమియో మెడికల్ స్టోర్స్ పర్యవేక్షణకు ఒక్క డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కూడా లేకపోవడం గమనార్హం. దీంతో ఎక్కడికక్కడ అనుమతులు లేకుండానే మెడికల్ స్టోర్స్ ఏర్పాటుచేస్తూ విక్రయాలను సాగిస్తున్నారు.

రోడ్డుపైనే దుకాణం

... 5వ పేజీ తరువాయి

సందర్భాల్లో 'డిమాలిషన్ నోటీస్' ఇస్తారని, అది అందిన 24 గంటల్లో తాము కరెంట్ కనెక్షన్ తీసేస్తామని చెబుతున్నారు. వారు నోటీస్ ఇవ్వకుండా కనెక్షన్ తీయలేమని అంటున్నారు. ఎస్‌టీసీ ఇచ్చిన చేతితోనే డిమాలిషన్ నోటీసు ఇవ్వకపోవడానికి డబ్బులు బాగా ముట్టడమే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నగరాన్ని ఒక ప్లానింగ్‌తో చక్కగా రూపొందించడానికి ఆ విభాగాన్ని ఏర్పాటు చేస్తే...అందులో సిబ్బంది అడ్డగోలుగా వ్యవహరిస్తూ రహదారులను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారు. జాతీయ రహదారిలో పోర్టు స్టేడియం నుంచి అక్కయ్యపాలెం వచ్చే సర్వీసు రోడ్డులో ఓ జూనియర్ కాలేజీ ముందు రహదారిలో ఏకంగా వస్త్ర దుకాణాలు కూడా పెట్టేసి నడవడానికి వీల్లేకుండా వ్యవహరిస్తున్నారు. ఎంవీపీ కాలనీలో ఫుట్‌పాత్‌ల ఆనవాళ్లు లేకుండా వాటిపైనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఇప్పుడు సీతమ్మధారలో ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ వెనక గేటు మార్గంలో కొత్త కొత్త దుకాణాలు పెడుతున్నారు. జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు మాత్రం నగరంలో రహదారుల ఆక్రమణలను పట్టించుకోవడం లేదు.

తాబేళ్ల గుడ్లకు కొరవడిన రక్షణ

... 5వ పేజీ తరువాయి

గుడ్లు తినేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ శాఖ తీరంలో ఆర్కే బీచ్, సాగర్‌నగర్, చేపలుప్పాడ, పెదనాగమయ్యపాలెంలలో వెదురు కర్రలతో తాత్కాలికంగా హేచరీస్‌లు ఏర్పాటుచేసి...తీరంలో దొరికిన గుడ్లను అక్కడకు తరలించి రక్షణ కల్పించేవారు. ప్రతి గడిలో ఏ తేదీన ఎన్ని గుడ్లు పాతారో...నమోదు చేస్తుంటారు. ఇందుకు మొత్తం 13 మంది బీచ్ వాచర్స్ పనిచేస్తున్నారు. గతంలో 20 మంది వరకు ఉండేవారు. వీరికి జనవరి నుంచి మే నెల వరకూ...ఐదు నెలలపాటు గౌరవ వేతనం కింద రూ.9,500 చొప్పున ఇస్తున్నారు. వీరు రాత్రి ఎనిమిది నుంచి పది గంటలు, తిరిగి తెల్లవారుజామున మూడు నుంచి ఉదయం ఐదారు గంటల వరకు తీరంలో పర్యటించి తాబేళ్ల గుడ్లు సేకరించి హేచరీస్‌లకు తీసుకువచ్చి అక్కడ ఇసుకలో చిన్నపాటి గొయ్యితీసి భద్రపరుస్తారు. తాబేళ్లు వచ్చిన జాడలను వీరు గుర్తించి అక్కడ గుడ్లు సేకరిస్తారు. గుడ్లు పెట్టిన రెండు, మూడు గంటల్లో హేచరీస్‌కు తీసుకువెళ్లి భద్రపరిస్తే ఫలదీకరణ శాతం ఎక్కువగా ఉంటుంది. తాబేళ్లు 80 నుంచి 150 వరకూ గుడ్లు పెడుతుంటాయి. గుడ్ల రక్షణకు వెదురు కర్రలతో హేచరీస్ నిర్మించాలి. గత ఏడాది నాలుగుచోట్ల హేచరీల నిర్మాణానికి రూ.నాలుగు లక్షలు వ్యయం చేశారు. అప్పట్లో పనిచేసిన అధికారులు రూ.లక్ష డ్రాచేసుకుని కాంట్రాక్టర్లకు ఇవ్వలేదు. మిగిలిన రూ.మూడు లక్షల బిల్లులు ఇంతవరకూ మంజూరుచేయలేదు. దీంతో ఈ ఏడాది ఒక్క సాగర్‌నగర్‌లోనే హేచరీ ఏర్పాటు చేశారు. ఫిషింగ్ హార్బర్ నుంచి పెదనాగమయ్యపాలెం వరకు తీరంలో తాబేళ్ల గుడ్లు సేకరించి సాగర్‌నగర్ హేచరీస్‌కు తరలించాల్సి వస్తోంది. ఇందుకు బీచ్ వాచర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు. గత ఏడాది పనిచేసిన ఐదు నెలలకుగాను మూడు నెలల గౌరవ వేతనం రెండు రోజుల క్రితం ఇచ్చారు. రెండు నెలల వేతనం పెండింగ్‌లో పెట్టారు. నెలకు ఇచ్చేది రూ.9,500. . అదీ ఏడాది తరువాత ఇస్తున్నారని బీచ్ వాచర్స్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

దాతలే ఆధారం

సముద్ర తాబేళ్ల రక్షణకు అవసరమైన హేచరీల నిర్మాణం, బీచ్ వాచర్స్‌కు వేతనాలు, ఇతర ఖర్చుల కోసం ప్రతి ఏడాదీ అటవీ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతుంటారు. గతంలో కొద్దోగొప్పో మంజూరుచేసేవారు. తరువాత ఏమైందో గానీ ప్రతిపాదనలు పంపినా నిధులు రాకపోవడంతో స్థానికంగా దాతల నుంచి సమీకరిస్తున్నారు. గత ఏడాది వరకు ఎన్టీపీసీ నిధులు సమకూర్చేది. ఈ ఏడాది చెన్నైకు చెందిన ట్రీ ఫౌండేషన్ నిధులు ఇవ్వడానికి ముందుకువచ్చింది.

శరవేగంగా గెడ్డ ఆధునికీకరణ

- రూ.కోటి మంజూరు చేసిన జీవీఎంసీ
- అడుగు భాగంలో కాంక్రీటు పనులు
- ముంపు ముప్పు తొలగించేలా చర్యలు

ఎంవీపీ కాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 18వ వార్డు పరిధిలోని దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన గెడ్డను ఎట్టకేలకు ఆధునికీకరిస్తున్నారు. ఈ గెడ్డ పనులు హనుమంతువాక కైలాసగిరి వంతెనను ఆనుకుని, హెల్త్ ఎరీనా సమీపం వరకు సాగుతున్నాయి. ముడసర్లోవ రిజర్వాయరు నుంచి ఈ గెడ్డ ఉంది. భారీ వర్షాల సమయంలో ప్రవాహం చాలా ఎక్కువగా ఉంటుంది. చాలా ఏళ్లగా పట్టించుకోకపోవడంతో పొదలు, పూడికతో నిండిపోయింది. ప్రస్తుతం రూ.కోటి జీవీఎంసీ నిధులతో దీనిని అభివృద్ధి చేస్తున్నారు. తొలుత 15 అడుగుల వెడల్పుతో కింది భాగంలో కాంక్రీటు వేయాలని ప్రతిపాదించారు. అయితే, పెద్ద గెడ్డను తక్కువ వెడల్పుతో చేస్తే, భారీ వర్షాల సమయంలో పరిసరాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని భావించిన అధికారులు దీనిని 30 అడుగులకు పెంచాలని నిర్ణయించారు. కింది భాగం కాంక్రీటు వేయడం వల్ల పూడికను సులభంగా తొలగించడానికి, మొక్కలు మొలవకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఇరువైపులా కాంక్రీటు గట్టు కట్టడం వల్ల ఓ పక్క ఉన్న శ్మశానవాటికను ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు వీలుగా ఉంటుందని భావిస్తున్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారిని వెడల్పు చేసినా, గెడ్డకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేపడుతున్నారు.



వెంకోజీపాలెం శ్మశానవాటిక వద్ద పనులు

రూ. 40 లక్షలతో ఇతర పనులు

గెడ్డ ఆధునికీకరణతో పాటు మరో రూ.40 లక్షలతో గెడ్డ పరిసరాల్లో పనులు చేపట్టనున్నారు. హనుమంతువాక, వెంకోజీపాలెం ప్రధాన రహదారికి కొండవాలు వైపున ఉన్న డ్రైనేజీ ఈ గెడ్డను అనుసంధానం చేశారు. అయితే దీనిని ఆధునికీకరించాల్సి ఉంది. అలాగే ప్రధాన రహదారి నుంచి శ్మశానవాటికలోకి ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న వంతెనను తొలగించి, నూతనంగా నిర్మించనున్నారు. ఇక, గెడ్డలో పూడికలు తొలగించడానికి యంత్రం ఉపయోగించాలంటే అందులోకి దిగడానికి మార్గం ఏర్పాటుచేయాలి. దీనికోసం ఒక ర్యాంప్‌ను నిర్మించనున్నట్టు జీవీఎంసీ సహాయ ఇంజనీరు అప్పలనాయుడు తెలిపారు. కొద్దిరోజుల్లోనే ఈ పనులు ప్రారంభమవుతాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు.



గెడ్డ అడుగు భాగంలో కాంక్రీటుతో చేపట్టిన పనులు

తగరపువలస మహిళా డిగ్రీ కళాశాలకు స్థలం

- ఆనందపురంలో ఐదెకరాలు కేటాయించిన కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): తగరపువలస ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఆనందపురం సర్వేనంబరు 309, 276లో ఐదు ఎకరాలు కేటాయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిరప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. తగరపువలసలో 2021లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మంజూరు చేశారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల కేజీబీవీ భవనాల్లో తాత్కాలికంగా కొనసాగుతోంది. కళాశాల భవనాలకు కేంద్ర ప్రభుత్వం'పీఎం ఉచ్ఛతర్ శిక్షా అభియాన్' పథకం నుంచి ఐదు కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటిని ఈ నెలాఖరులోగా ఖర్చుచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తగరపువలసలో కళాశాల నిర్వహణకు తగిన భవనాలు నిర్మించేందుకు సరిపడా భూమి లేనందున ఆనందపురం గ్రామానికి ఆనుకుని ఐదెకరాలు కేటాయించారు.

గోతులను పూడ్చారు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పనులు పరిశీలిస్తున్న ఏఈ రహీమ్

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 15వ వార్డు పాత వెంకోజీపాలెంలో వీధులు, ప్రధాన రహదారిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వద్ద గోతులను పూడ్చారు. యూజీడీ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు శనివారం యూజీడీ ఏఈ రహీమ్ దగ్గరుండి వీధుల్లో అసంపూర్ణంగా వదిలేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ గోతులకు మరమ్మతులు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

సీతంపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పౌరగ్రంథాలయంలో శనివారం శిఖరం ఆర్ట్ థియేటర్స్ గొల్లా కృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, సంగీత, నృత్య రూపకాలను ప్రదర్శించారు. 20 మంది చిన్నారులు ప్రదర్శించిన సంగీత, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ మీగడ శశిభూషణస్వామి, నటులు, దర్శకులు, ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌందర్య సురేష్, నాట్య వసంత తదితరులు చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. ప్రముఖ నాట్యాచార్యులు తాళ్లపాక సందీప్‌కుమార్, నాట్య గురువులు కె.కరుణామోహన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనమూర్తి, ఎంవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **తండేల్:** జగదాంబ, సంగం, కామేశ్వరి, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ(గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ(కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ),
- **భవానీ వార్డ్:** జగదాంబ, రమాదేవి
- **మదగజరాజ:** జగదాంబ, వెంకటేశ్వర-1, సౌజన్య (గోపాలపట్నం), శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా),
- **సంక్రాంతికి వస్తున్నాం:** శారద, మెలోడీ, జగదాంబ, కిన్నెర, కాంతి, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్:** శరత్, శ్రీకన్య, కిన్నెర, సుకన్య, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్:** మెలోడీ, సంగం, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), కన్యకాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 13, వంకాయలు (తెలుపు) 16, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 42, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 42, బీరకాయలు 50, ఆనపకాయ12, కాలీఫ్లవర్ 12, క్యాబేజ 12, క్యారెట్ 26 దొండకాయలు 32, బంగాళదుంపలు 17, అరటికాయ 7, మునక్కాడలు (కిలో) 80, అల్లం 40, బరబాటి 30, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 62, బద్దచిక్కుడు 26, దోసకాయలు 22, వెల్లుల్లి 170, కొబ్బరికాయ 25, బీన్స్ (పెన్సిల్) 40, కీరదోస 26, కాప్సికమ్ 40, పొట్లకాయ 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 38, కంద 56, దేముడుచిక్కుడు 28, గోరు చిక్కుడు 28, కూరపెండలం 26, బ్రకోలి 55, నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 20, మామిడి అల్లం 46, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	460
విజయనగరం	464
శ్రీకాకుళం	464

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190

క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి



చిన్నారులతో డీసీపీ లతామాధురి

మద్దిలపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలని డీసీపీ కె.లతామాధురి అన్నారు. పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన గురుస్థానం పాఠశాల ఏడో వార్షికోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక దశ నుంచే చిన్నారులకు విలువలు, మన సంస్కృతిపై అవగాహన కల్పించాలని కోరారు. పిల్లల పెంపకంపై నిర్లక్ష్య ధోరణితో తల్లిదండ్రులు ఉండకూడదన్నారు. పిల్లలు పాల్గొనే ప్రతి అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏసీపీ వెంకటరావు, స్కూల్ డైరెక్టర్ ఎస్.ఖాన్, ప్రిన్సిపాల్ గౌసియా బేగం, షరూఖీ, నిషా, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీత కార్మికుల మద్యం దుకాణాలకు 316 దరఖాస్తులు

- వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో రేపు డ్రా

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీత కార్మికులకు కేటాయించిన 14 మద్యం దుకాణాలకు 316 దరఖాస్తులు అందినట్టు జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. అత్యధికంగా గెజిట్ సీరియల్ నంబరు పదికి 35 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా పద్మనాభం మండలంలోని దుకాణానికి పది దరఖాస్తులు అందాయన్నారు. ఆదివారం దరఖాస్తుల పరిశీలన జరిపి, సోమవారం ఉదయం పది గంటలకు వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో జిల్లా కలెక్టర్ ఎంఎన్‌హరేంధిరప్రసాద్ సమక్షంలో లాటరీ తీసి దుకాణాలను కేటాయిస్తామన్నారు. ఉదయం 10 గంటలకు ప్రక్రియ ప్రారంభమవుతుందని, దరఖాస్తుదారులంతా ఉదయం ఎనిమిది గంటలకే పత్రాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

ఢిల్లీ ఫలితాలు కొండంత బలాన్నిచ్చాయి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు



బీజేపీ కార్యాలయం వద్ద నృత్యం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు

పెదవాల్తేరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి కొండంత బలాన్ని ఇచ్చాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పేర్కొన్నారు. ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడంతో శనివారం పార్టీ నగర కార్యాలయంలో సంబరాలు చేసుకుని, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి కీలకమైన ఢిల్లీలో బీజేపీ అఖండ విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తోందని, ఢిల్లీ విజయం ఆత్మస్థైరాన్ని ఇచ్చిందన్నారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సుస్థిరమైన పరిపాలన అందించడంతో దేశమంతా పార్టీ పట్ల అభిమానం వెల్లివిరుస్తోందన్నారు. 48 శాతంపైగా ఓట్లతో అపూర్వ విజయం సాధించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మేడపాటి రవీంద్ర, నాగేంద్ర, సుహాసిని ఆనంద్, కోరాడ పావని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారు పార్కింగ్‌గా మారిపోతున్న ఫుట్‌పాత్‌లు

ఆరిలోవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆరిలోవలో పలు ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లు కార్ల పార్కింగ్‌గా మారిపోతున్నాయి. ముఖ్యంగా బీఆర్‌టీఎస్ రోడ్డును ఆనుకుని ఉన్న సర్వీసు రోడ్డులో ఫుట్‌పాత్‌లన్నీ ఆక్రమణలకు గురయాయి.. ఇందులో కార్లను పార్క్ చేయడంతో పాటు, దుకాణాలను ఏరాక్లైటు చేశారు. జీవీఎంసీ అధికారులు ఫుట్‌పాత్‌ల వెడల్పును పది అడుగులకు పెంచడంతో కార్లను పార్క్ చేసుకునేందుకు ఇవి అనువుగా మారాయి. ఈ నేపథ్యంలో పెదగదిలి నుంచి దీనదయాల్‌పురం వరకు ఉన్న ఫుట్‌పాత్‌లన్నీ ఆక్రమణకు గురయ్యాయి. దీంతో పాదచారులు రోడ్డుపైనే వాహన రాకపోకల మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో నడవాల్సి వస్తోంది. కాగా మరో కొంతమంది ఫుట్‌పాత్‌లపై చిన్నచిన్న దుకాణాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఎవరి అవసరాలకు తగిన విధంగా వారు ఆక్రమణలకు తెగబడడంతో ఫుట్‌పాత్‌లు కనిపించకుండా పోయాయి. ఇంత జరుగుతున్నా జీవీఎంసీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల వాసులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించి, పాదచారులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పెదగదిలి వద్ద ఫుట్‌పాత్‌ను కారు పార్కింగ్‌గా మార్చిన దృశ్యం

దివ్యాంగుల క్రికెట్ జట్టు ఎంపికకు 35 మంది హాజరు



హాజరైన క్రికెటర్లతో ఎంపిక సంఘం సభ్యులు

విశాఖపట్నం స్పోర్ట్సు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) సహకారంతో డిఫరెంట్లీ ఏబుల్డ్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ శనివారం నిర్వహించిన దివ్యాంగ క్రికెట్ ఆటగాళ్ల ఎంపికలకు అనూహ్య స్పందన వచ్చింది. వీడీసీఏ-బి గ్రౌండ్‌లో నాలుగు కేటగిరీలలో జరిగిన ఈ ఎంపికల కు విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి 35 మంది హాజ రై బౌలింగ్, బ్యాటింగ్‌లో ప్రతిభను ప్రదర్శించారని డిఫరెంట్లీ ఏబుల్డ్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ తెలిపారు. అనివార్య కారణాల వలన ఆసక్తి గల కొందరు క్రీడాకారులు హాజరుకాలేకపోయారని, దీంతో రెండో విడత ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శనివారం జరిగిన ఎం పికలకు అతిథులుగా విచ్చేసిన ఏసీఏ ఏజీఎం డి.శివకుమార్, విశాఖ జిల్లా దివ్యాంగుల క్రికెట్ సంఘం అధ్యక్షుడు మద్దాల సతీష్‌లు పోటీలు ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల క్రికెట్ సంఘం ప్రతినిధులు సురవరపు రామన్ సుబ్బారావు, ఇట్లూరి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎం.వి. రమణ, అనుపమరామ్, కోచ్ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఉక్కు కార్మికులకు జీతాలు చెల్లించరా?

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు




సమావేశంలో మాట్లాడుతున్న నరసింగరావు

జగదాంబ కూడలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉక్కు కార్మికులకు ఐదు నెలలుగా బకాయి పడిన వేతనాలను తక్షణమే చెల్లించాలని సిటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు. శనివారం సిటు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతనాలు అందక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. గత ఏడాది బోనస్, ఇంటి అద్దె, ఆర్జిత సెలవుల మొత్తాలు చెల్లించకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. నిరుడు ఏప్రిల్ 1 నుంచి యాజమాన్యం కరెంట్ బిల్లులను ఒక్కసారిగా 16 రెట్లు పెంచడం అన్యాయమ న్నారు. కార్మికులకు యూనిఫారం కూడా సమకూర్చడం లేదని, ఆసుపత్రిలో వైద్యు లు, మందులు లేవని విమర్శించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఉద్యమ బాట పట్టడంతో కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తోందని ఆరోపించారు. కర్మాగారానికి ముడిసరుకు రాకుండా ఆటంకాలు కల్పిస్తోందని విమర్శించారు. ఇటీవల ప్రకటించిన ప్యాకేజీ నిధులు ఉక్కు నిర్వహణకు వినియోగించాలని హితవు పలికారు.

వైభవంగా విఘ్నేశ్వరాలయ వార్షికోత్సవం

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 15వ వార్డులోని సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో ఉన్న విఘ్నేశ్వరాలయం వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, కర్రి గౌరీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





విఘ్నేశ్వర ఆలయంలో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి, వెంకటేశ్వరస్వామికి అభిషేకం

భీష్మ ఏకాదశి పూజలు

ఎంవీపీ కాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఎంవీపీ కాలనీ ఆరో సెక్టారులోని శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శాంతిపాఠం, భీష్మ ఏకాదశి పూజలతోపాటు సాయంత్రం పండిత సదస్యం నిర్వహించారు. ఆదివారం చతుస్థానార్చన మహాపూర్ణాహుతి, సముద్రతీరాన చక్ర స్నానం, సాయంత్రం దేవతోద్వాసన, ద్వాదశి ఆరాధన, శ్రీపుష్ప యాగం, ధ్వజావరోహణం, సప్తావరణలు, కుంభప్రోక్షణం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఈ నెల 9 వరకూ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ నెల 12న శ్రీఉమారాలింగేశ్వరస్వామివారి 41వ వార్షిక కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు.

పరిశోధక హాస్టల్ ఎదుట విద్యార్థుల ఆందోళన



హాస్టల్ ఎదుట ఆందోళన చేస్తున్న ఏయూ పరిశోధక విద్యార్థులు

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని పరిశోధక హాస్టల్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పరిశోధక విద్యార్థులు శనివారం హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఆహారంలో నాణ్యత లేదని, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. వెంటనే పరిశోధక కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.వి.రామరాజు స్పందించి సమస్యను పరిష్కరించడంతో ఆందోళన విరమించారు. ఈ విషయంలో చీఫ్ వార్డెన్ విజయబాబు రాజీనామా చేశారని, ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్నారని విద్యార్థులు తెలిపారు.

ఉపాధి హామీలో పశుగ్రాసం సాగు

- జాబ్ కార్డులున్నవారికి అవకాశం
- గ్రామసభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక
- దరఖాస్తులను ఆహ్వానిస్తున్న అధికారులు



పద్మనాభం రూరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసం పెంచుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. గతంలో 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ పథకాన్ని అమలు చేసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూర్తిగా రద్దు చేయడంతో రైతులకు తీవ్ర ఇక్కట్లు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నిబంధనలను విడుదల చేసింది. ఉపాధి హామీ పథకంలో కూలీగా జాబ్‌కార్డు ఉండి, పది సెంట్లకు తగ్గకుండా సొంత భూమి ఉన్న రైతులంతా ఈ పథకం కింద పశుగ్రాసం పెంచుకోవడానికి అర్హులుగా ప్రకటించింది. కొద్దిపాటి సాగు భూమి ఉండి, పాడి పశువుల పోషణ ద్వారా కుటుంబాలను సాకేసన్న, చిన్న కారు రైతులకు ఇది దోహదపడుతుందని వివరించింది. పశుగ్రాసం పెంపకాన్ని ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి నుంచే పశుగ్రాసం పెంపకాన్ని ప్రారంభించే వేసవిలో పశువుల మేతకు ఇబ్బంది లేకుండా చూసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇందులో భాగంగా ప్రతి మండలంలో 40 నుంచి 50 ఎకరాల వరకు పశుగ్రాసం పెంచడానికి పశుసంవర్ధక శాఖ అధికారులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సుమారు పది సెంట్ల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేస్తే ఉపాధి కూలీ వేతనంగా రూ.3వేలు, మెటీరియల్ ఖర్చుగా రూ.3.599కలిపి మొత్తం రూ.6.599 ప్రభుత్వం అందిస్తుంది. అదే 50 సెంట్ల విస్తీర్ణంలో సాగుచేస్తే కూలీ వేతనంగా రూ.15వేలు, మెటీరియల్ ఖర్చుగా రూ.17.992మొత్తం రూ.32.992 పొందవచ్చు. ఆసక్తి గల రైతులు సమీపంలోని పశువైద్యా కేంద్రాలతో పాటు రైతుసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. జాబ్‌కార్డు, పొలానికి సంబంధించిన 1బి.అడంగల్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలు జతచేయాలి. గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. పశుగ్రాసం సాగు చేపట్టిన తర్వాత ఉపాధి అధికారులు, పశువైద్యులు పరిశీలించి ధ్రువీకరించిన అనంతరం రైతులకు బిల్లులు మంజూరవుతాయి.

CLASSIFIEDS

DANCE CLASSES
★ Home Tutions for Western Dance, Weight Loss Programs and Personal Physical Fitness Training will be taken. Contact : 8822681025
AJV_231043

CHANGE OF NAME
I, NAGIREDDY NAGALAKSHMI (Old Name), D/o. Nagireddy Baburao, R/o. D.No.2-45, Kodavatipudi Village, Kotauratla Mandal, Anakapalli Dist. After my marriage change my name from NAGIREDDY NAGALAKSHMI (Old Name) to BAGUDU NAGALAKSHMI (New Name). Henceforth I am being called as BAGUDU NAGALAKSHMI (New Name), W/o. Thataji for all purposes.

CHANGE OF NAME
★ I, HUSNARA BEGUM (Old Name), W/o. Abdul Rasool, R/o. 11-38-21, Azeemabad, Gajuwaka, Visakhapatnam. Change my name from HUSNARA BEGUM (Old Name) to HUSNARA BEGAM (New Name). Henceforth I am being called as HUSNARA BEGAM (New Name) for all purposes.
AJV_231071

CHANGE OF NAME
★ I, GUNDU RAJALAKSHMI (Old Name), W/o. Gundu Kukkuteswara Rao, R/o. 9-2-51, Kathulagudem, Pithapuram, Kakinada. Change my name from GUNDU RAJALAKSHMI (Old Name) to GUNDU RAJYA LAKSHMI (New Name). Henceforth I am being called as GUNDU RAJYA LAKSHMI (New Name) for all purposes.
AJV_231072

CHANGE OF NAME
★ I, GUNDU KUKKUTESWARAO (Old Name), S/o. Gundu Venkata Ramarao, R/o. 9-2-51, Kathulagudem, Pithapuram, Kakinada. Change my name from GUNDU KUKKUTESWARAO (Old Name) to GUNDU KUKKUTESWARA RAO (New Name). Henceforth I am being called as GUNDU KUKKUTESWARA RAO (New Name) for all purposes.
AJV_231073

CHANGE OF NAME
★ I, KAPUGANTI MURALI KRISHNA (Old Name), S/o. Kapuganti Surya Prakasa Rao, R/o. 9-20-10, Lakshmi Nagar, Anakapalli. Change my name from KAPUGANTI MURALI KRISHNA (Old Name) to KAPUGANTI MURALI (New Name). Henceforth I am being called as KAPUGANTI MURALI (New Name) for all purposes.
AJV_231074

LEASE / RENT
★ 7 షాప్స్ ఫర్ రెంట్ ఇన్ రామమూర్తి శెట్టి కాంప్లెక్స్ నియర్ పెరుగు బజార్ జంక్షన్, అనకాపల్లి టౌన్, 1 షాప్ - 13x9.5 స్క్వేర్ ఫీట్ ఫేసింగ్ మెయిన్ రోడ్, 1 షాప్ - 13x12 స్క్వేర్ ఫీట్ ఫేసింగ్ పప్పుల వీధి, 5 షాప్స్ 13x12 స్క్వేర్ ఫీట్ ఈచ్. ఫర్ డిటెయిల్స్ కాంటాక్ట్ : 9840941980. కార్తీక్.జి
AJV_205248

For Advertisement Contact :
9963231176
9966165093

WANTED
Wanted a Male Receptionist for 99 Mindfit Doctors office. Requires good communication skills in Telugu and English. Come directly on Sunday 9th, February.
9398576467, 6281085308

PLOTS FOR SALE
★ 4 లక్షల 40 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్స్ @ అనకాపల్లి & దేవరాపల్లి గేటెడ్ కమ్యూనిటీ, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్. ఫోన్ : 88852 87788
AJV_205227

★ సువర్ణ అవకాశము.. VMRDA అప్రూవ్డ్ Plots కొత్తవలస, అయినాడలో అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలవు. Cont: 7995406518.
AJV_205225

★ VUDA Plot - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930.
AJV_205228

LAND FOR SALE
★ 70 cents mango garden for sale near alamanda & nearly 2 acrs mango garden complete fence power borewell submersible pump, permanent shed for dairy farm for sale ph: 98483 72035
AJV_205247

నటీనటులు కావలెను
★ నూతన నటీనటులకు అవకాశం. హీరో, హీరోయిన్స్, క్యారెక్టర్ ఆర్టిస్టులు మరియు టెక్నీషియన్స్ కావలెను. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి : 9394738004
AJV_231075

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రమాదమని తెలిసినా..!

కప్పరాడ-ఊర్వశి జంక్షన్ల మధ్య డేంజర్..యమ డేంజర్

కంచరపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి కప్పరాడ జంక్షన్ నుంచి ఊర్వశి జంక్షన్ మధ్యలో కొంత మంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులు జీబ్రా క్రాసింగ్‌ల వద్ద రోడ్డు దాటుతుండడం భారీ వాహనదారులను ఆందోళనకు గురిచేస్తుంది. ఊర్వశి జంక్షన్ నుంచి తాటిచెట్లపాలెం సిగ్నల్ పాయింట్ వరకు జాతీయ రహదారిలో ఎక్కడా మలుపు తిరగడానికి అవకాశం లేదు. రోడ్డుకు ఒకవైపు నుంచి మరో వైపునకు వెళ్లాలంటే ఊర్వశి జంక్షన్‌కు లేదా తాటిచెట్లపాలెం సిగ్నల్ పాయింట్‌కు రావాలి. దీనిని ఇబ్బందిగా భావించే కొందరు ద్విచక్రవాహనదారులు స్థానిక కప్పరాడ, జవహర్‌లాల్ నగర్ వినాయక గుడి దగ్గర పాదచారులు దాటే చిన్నపాటి దారి గుండా రోడ్డును దాటడానికి ప్రయత్నిస్తున్నారు. జాతీయ రహదారి కావడంతో రెండు వైపులా అతివేగంతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ పరిస్థితిలో ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. పాదచారుల కోసమే ఏర్పాటు చేసిన ఈ జీబ్రా క్రాసింగ్ మార్గం గుండా ద్విచక్రవాహనాల రాకపోకలను పటిష్టంగా నివారించగలిగితే పెను ప్రమాదాలకు అవకాశం ఉండదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటుతున్న ద్విచక్రవాహనదారులు

దివ్యాంగుల క్రికెట్ జట్టు ఎంపికకు 35 మంది హాజరు

విశాఖపట్నం స్పోర్ట్స్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) సహకారంతో డిఫరెంట్లీ ఏబుల్డ్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ శనివారం నిర్వహించిన దివ్యాంగ క్రికెట్ ఆటగాళ్ల ఎంపికలకు అనూహ్య స్పందన వచ్చింది. వీడీసీఏ-బి గ్రౌండ్‌లో నాలుగు కేటగిరీలలో జరిగిన ఈ ఎంపికల కు విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి 35 మంది హాజ రై బౌలింగ్, బ్యాటింగ్‌లో ప్రతిభను ప్రదర్శించారని డిఫరెంట్లీ ఏబుల్డ్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ తెలిపారు. అనివార్య కారణాల వలన ఆసక్తి గల కొందరు క్రీడాకారులు హాజరుకాలేక పోయారని, దీంతో రెండో విడత ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శనివారం జరిగిన ఎం పికలకు అతిథులుగా విచ్చేసిన ఏసీఏ ఏజీఎం డి.శివకుమార్, విశాఖ జిల్లా దివ్యాంగుల క్రికెట్ సంఘం అధ్యక్షుడు మద్దాల సతీష్‌లు పోటీలు ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల క్రికెట్ సంఘం ప్రతినిధులు సురవరపు రామన్ సుబ్బారావు, ఇట్లూరి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎం.వి. రమణ, అనుపమరామ్, కోచ్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.



హాజరైన క్రికెటర్లతో ఎంపిక సంఘం సభ్యులు

గీత కార్మికుల మద్యం దుకాణాలకు రేపు డ్రా

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీత కార్మికులకు కేటాయించిన 14 మద్యం దుకాణాలకు 316 దరఖాస్తులు అందినట్టు జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. అత్యధికంగా గెజిట్ సీరియల్ నంబరు పదికి 35 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా పద్మనాభం మండలంలోని దుకాణానికి పది దరఖాస్తులు అందాయన్నారు. ఆదివారం దరఖాస్తుల పరిశీలన జరిపి, సోమవారం ఉదయం పది గంటలకు వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ థియేటర్‌లో జిల్లా కలెక్టర్ ఎంఎన్‌హరేంధిరప్రసాద్ సమక్షంలో లాటరీ తీసి దుకాణాలను కేటాయిస్తామన్నారు. ఉదయం 10 గంటలకు ప్రక్రియ ప్రారంభమవుతుందని, దరఖాస్తుదారులంతా ఉదయం ఎనిమిది గంటలకే పత్రాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

ఢిల్లీ పీఠం దక్కడంతో బీజేపీ గెలుపు సంబరాలు



బీజేపీ కార్యాలయం వద్ద సంబరాల్లో పాల్గొన్న శ్యామలదీపిక, ఇతర నాయకులు

సీతమ్మధార, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ పీఠం దక్కడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆనందడోలికల్లో తేలియాడుతున్నారు. సీతమ్మధారలోని ఆ పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకురాలు శ్యామల దీపిక ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఉత్తర నియోజకవర్గంలోని కూటమి నాయకులు కార్యాలయం వద్దకు చేరుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా శ్యామల దీపిక మాట్లాడుతూ ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఆనందదాయకమన్నారు. బీజేపీని గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

'పార్కు ఎదుట కబాబ్ దుకాణం వద్దు'

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పార్కు ఎదుట కబాబ్ దుకాణం ఏర్పాటు చేయడంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని వాకర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం వేరే ప్రాంతానికి చెందిన వారు పార్కు ఎదుట కబాబ్ దుకాణాన్ని ఏర్పాటు చేయడంతో తామంతా వెళ్లి అడిగితే తమపై దౌర్జన్యానికి దిగారని వాపోయారు. కబాబ్ కాల్చుతున్నప్పుడు వచ్చిన పొగ తాము పీల్చి ఊపిరి ఆడడం లేదంటున్నారు. వాకింగ్, ఓపెన్ జిమ్ చేస్తున్న పార్కు ఎదుట కబాబ్ దుకాణం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. మద్యం దుకాణం, బార్ ఎదుట ఏర్పాటు చేయాల్సిన కబాబ్ దుకాణాన్ని ఇక్కడ పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీనివల్ల మందుబాబులు ఇక్కడకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. కబాబ్ పొగ పీల్చితే వ్యాధులు వచ్చి అనారోగ్యానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వాకర్లు కోరుతున్నారు.

మోటారు వాహనాల బహిరంగ వేలం 18న

మహారాణిపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): హార్బర్ పోలీసు స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న 9 మోటారు సైకిల్ వాహనాలను ఈ నెల 18న బహిరంగ వేలం వేయనున్నట్లు పోలీసు స్టేషన్ అధికారి సీహెచ్ సింహాద్రి నాయుడు తెలిపారు. ఈ వాహనాల యజమానులు, సంబంధిత ఇన్సూరెన్స్ వారు ఎలాంటి క్లయిమ్ చేయకపోవడంతో మహారాణిపేట తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు 18న ఉదయం 11 గంటలకు కొమ్మాది జంక్షన్ వద్ద వెహికల్స్ డంపింగ్ యార్డులో బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని తెలిపారు.

రామ్‌నగర్‌లో విద్యామేళా

మహారాణిపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నగరం ఎప్పటి నుంచో అంతర్జాతీయ విద్యా కేంద్రంగా ఉందని ఐడీపీ ఎడ్యుకేషనల్ రీజనల్ డైరెక్టర్ పి.కుమార్ అన్నారు. శనివారంరామ్‌నగర్‌లోని ఓ సమావేశ మందిరంలో విద్యామేళా నిర్వహించారు. విద్యారులకు అవసరమైన సమాచారం, వనరులు అందిస్తామన్నారు. విద్యార్థుల విజయానికి అవసరమైన నిపుణుల మార్గదర్శకత అందించటమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.

నేడు మత సామరస్య సదస్సు

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మత సామరస్య సదస్సును ఈ నెల 9న డా.ఎల్.బి.కాలేజీ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు చైర్మన్ నరవ ప్రకాశరావు తెలిపారు. ఐక్యరాజ్య సమితి ఏటా ఫిబ్రవరిలో మత సమైక్యత-ప్రపంచ శాంతి వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. రామకృష్ణ ఆశ్రమానికి చెందిన స్వామి కృష్ణశాఖానంద్, గాంధీ కేంద్రం జాయింట్ సెక్రటరీ డా.కె.ఎస్.ఎన్.మూర్తి, యునైటెడ్ రిలీజియన్స్ ఇనీషియేటివ్ కో-ఆర్డినేటర్ డా.ప్రజ్ఞాన్‌కుమార్ పాల్గొంటారన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

మహారాణిపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆక్టోపస్, అసెంబ్లీ, అయోధ్య రామమందిరం తదితర నమూనాలు విద్యార్థులు రూపొందించి అబ్బురపరిచారు. జాలారిపేట సమీపంలోని కొత్తరోడ్డు వద్ద మదర్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్యామ్ విద్యుత్ (జల విద్యుత్) తయారు చేయటం, జీర్ణవ్యవస్థ, కోర్టు, శరీర భాగాలు, అయోధ్య రామమందిరం, భూతాపం (గ్లోబల్ వార్మింగ్) వంటి 110 నమూనాలతో విద్యార్థుల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు చీకటి రమేష్, ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన అసెంబ్లీ నమూనా



ఆక్టోపస్ నమూనా వద్ద విద్యార్థులు

బాలల హక్కుల రక్షణ సామాజిక బాధ్యత



కార్యక్రమంలో డైరీని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

సీతమ్మధార, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత అని నూతన డైరీ ఆవిష్కరణ సభలో వక్తలు పేర్కొన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం రూపొందించిన నూతన డైరీ ఆవిష్కరణ సభ పౌరగ్రంథాలయంలో శనివారం జరిగింది. ఫోరం అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో జీవీఎంసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ వీవీ వామనరావు మాట్లాడుతూ చైల్డ్‌రైట్స్ అవేర్‌నెస్ ఫోరం సభ్యులు సూక్ష్మంగా దాగి ఉన్న బాలల హక్కుల పరిరక్షణ, ఉల్లంఘన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్ కో-ఆర్డినేటర్ పి.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ నేటికీ బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగుతుండడం బాధాకరమన్నారు. ఈ విషయంలో సమాజానికే అవగాహన అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ ఆర్ఎంవో డాక్టర్ డి.భాస్కరరావు, అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి బొల్లా ప్రగడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం, ఆకుల సాయి సంహిత, కె.ఎల్లయ్య, బి.లవకుశ, ప్రవీణ, బి.సంతోష్, కరుణాకర్, ఎం.హరీష్‌కుమార్, బచ్చు లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత నృత్య ప్రదర్శనలు



ప్రశంసాపత్రాలు పొందిన నృత్యకారులతో అతిథులు

సీతంపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణ జన్మదినం సందర్భంగా శనివారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ గొల్లా కృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, సంగీత, నృత్య రూపకాలను ప్రదర్శించారు. 20 మంది చిన్నారులు ప్రదర్శించిన సంగీత, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ మీగడ శశిభూషణ స్వామి, నటులు, దర్శకులు, ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌందర్య సురేష్, నాట్య వసంత తదితరులు చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. ప్రముఖ నాట్యాచార్యులు తాళ్లపాక సందీప్‌కుమార్, నాట్య గురువులు కె.కరుణామోహన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్‌మూర్తి, ఎంవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి వేడుకలు

అల్లిపురం/దొండపర్తి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం వెంకటేశ్వర మెట్ట బల్లిగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భీష్మఏకాదశి పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున గొల్లసన్నిధి సేవ నిర్వహించి సుప్రభాతం వినిపించారు. అనంతరం ఆలయ అర్చకులు రాఘవాచార్యులు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శనివారం స్వామికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దొండపర్తి ప్రధాన రహదారిలోని ఎరుకుమాంబ ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి ఆలయ ఈవో రమాబాయి నారికేళ అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో హరిహర నామ సంకీర్తన, ఏకాహం నిర్వహించారు.



శ్రీనివాసనగర్‌లో శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



బల్లిగిరి వెంకటేశునికి హారతి ఇస్తున్న అర్చకుడు

వైభవంగా శిఖర ప్రతిష్ఠ

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 44వ వార్డు శ్రీనివాసనగర్‌లోని సిద్ధి గణపతి గిరిజా సుందరేశ్వరి సుబ్రహ్మణ్య ధ్వజ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వేదపండితుల సమక్షంలో వైభవంగా జరిగింది. శ్రీకాకుళం దేవి ఆశ్రమం, దేవి ఉపాసకులు సహస్ర చక్ర ప్రతిష్ఠాపకులు బ్రహ్మశ్రీ తేజోమూర్తి బాల భాస్కర శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారికి పూజలు చేశారు. ఆలయ కమిటీ, శ్రీనివాస సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కంబాలకొండలో నగర వనం

... 5వ పేజీ తరువాయి

ఆధునికీకరిస్తున్నారు. క్యాంటీన్, యాంఫీ థియేటర్ మధ్య రూ.2.5 లక్షలతో సుమారు 10 అడుగుల ఎత్తులో చెక్కతో డెక్ నిర్మిస్తున్నారు. అలాగే బోటు షికారు సౌకర్యం ఉన్న డేగలగెడ్డ రిజర్వాయర్‌కు ఆనుకుని ఇనుముతో నిర్మించిన డెక్ పాడైవడంతో దానికి సమీపంలో రూ.3.5 లక్షలతో చెక్కతో 15 అడుగుల ఎత్తులో కొత్తది నిర్మిస్తున్నారు. దానిపై నుంచి కంబాలకొండలో చాలా వరకు ప్రాంతం, చుట్టూ ఉన్న కొండలు కనిపిస్తాయి.

అదేవిధంగా క్యాంటీన్‌కు కొద్దిదూరంలో గల గెస్ట్‌హస్‌ను రూ.15 లక్షలతో ఆధునికీకరిస్తున్నారు. గెస్ట్ హౌస్‌లో ఏసీ, ఇతర సదుపాయాలు కల్పించనున్నారు. సందర్శకులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వినియోగించుకునేలా అద్దెకు ఇస్తారు. డేగలగెడ్డ రిజర్వాయర్‌కు ఆనుకుని రెండుచోట్ల గడ్డితో పగోడాలు ఏర్పాటుచేశారు. రిజర్వాయర్‌కు ఆనుకుని సుమారు అర కిలోమీటరు పొడవునా రెండు మీటర్ల వెడల్పుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నారు. గతంలో ఉన్న యోగా సెంటర్‌ను రూ.ఐదు లక్షలతో ఆధునికీకరిస్తున్నారు.

జాతీయ రహదారి నుంచి కంబాలకొండ వెళ్లి, తిరిగి బయటకు వచ్చే క్రమంలో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కంబాలకొండ నుంచి నేరుగా జాతీయ రహదారి వైపు రాకుండా హైవేకు సమాంతరంగా కంబాలకొండలోనే ఒక రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించి జూ ప్రధాన గేటు ఎదురుగా హైవేపైకి చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా శనివారం అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ శాస్త్రి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కోటేశ్వరరావులు కంబాలకొండలో పనులు పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పుట్టగొడుగుల్లా ఆయుర్వేద దుకాణాలు

... 5వ పేజీ తరువాయి

మందులు మాత్రమే విక్రయించాలి. ఏపీ ఆయుర్వేదిక్ అండ్ హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్-1956 ప్రకారం ఆయుష్ డిపార్టుమెంట్ ఆయుర్వేద మెడికల్ స్టోర్ ఏర్పాటుచేసేందుకు అనుమతి ఇస్తుంది. ఈ అనుమతి కోసం ఆంధ్ర బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. స్టోర్ ఏర్పాటుకు అనుమతి కావాలంటే సదరు దరఖాస్తుదారుడు పదో తరగతి పాస్ కావాలి. ఆరేళ్లపాటు అర్హుడైన ఆయుర్వేద వైద్యుడి వద్ద పనిచేసి ఉండాలి. దుకాణం ఏర్పాటుకు సంబంధించి స్థలం, ఇతర నిబంధనలు ఉంటాయి. హోమియో మెడికల్ స్టోర్ ఏర్పాటుకు డ్రగ్ అండ్ కాస్మోటిక్ యాక్ట్-1940...లైసెన్స్ రూల్-1945 ప్రకారం ఆయుష్ విభాగమే అనుమతి ఇస్తుంది. దుకాణం ఏర్పాటుచేయదలచుకున్నవారు హోమియో ఫార్మసిస్టు కోర్సు పూర్తిచేయాలి. వైద్యుడు కూడా పెట్టుకోవచ్చు. ఆయుర్వేద దుకాణాలను పర్యవేక్షించేందుకు జిల్లాకు కనీసం నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉండాలి. కానీ, రాష్ట్రవ్యాప్తంగా ఆయుర్వేద మెడికల్ స్టోర్స్ తనిఖీలు, ఫార్మాస్యూటికల్‌కంపెనీల్లో తయారయ్యే మందులను పర్యవేక్షించేందుకు ఒకే ఒక్క డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. దాంతో జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ఇక, హోమియో మెడికల్ స్టోర్స్ పర్యవేక్షణకు ఒక్క డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కూడా లేకపోవడం గమనార్హం. దీంతో ఎక్కడికక్కడ అనుమతులు లేకుండానే మెడికల్ స్టోర్స్ ఏర్పాటుచేస్తూ విక్రయాలను సాగిస్తున్నారు.

రోడ్డుపైనే దుకాణం

... 5వ పేజీ తరువాయి

సందర్భాల్లో 'డిమాలిషన్ నోటీస్' ఇస్తారని, అది అందిన 24 గంటల్లో తాము కరెంట్ కనెక్షన్ తీసేస్తామని చెబుతున్నారు. వారు నోటీస్ ఇవ్వకుండా కనెక్షన్ తీయలేమని అంటున్నారు. ఎన్‌ఓసీ ఇచ్చిన చేతితోనే డిమాలిషన్ నోటీసు ఇవ్వకపోవడానికి డబ్బులు బాగా ముట్టడమే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నగరాన్ని ఒక ప్లానింగ్‌తో చక్కగా రూపొందించడానికి ఆ విభాగాన్ని ఏర్పాటు చేస్తే...అందులో సిబ్బంది అడ్డగోలుగా వ్యవహరిస్తూ రహదారులను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారు. జాతీయ రహదారిలో పోర్టు స్టేడియం నుంచి అక్కయ్యపాలెం వచ్చే సర్వీసు రోడ్డులో ఓ జూనియర్ కాలేజీ ముందు రహదారిలో ఏకంగా వస్త్ర దుకాణాలు కూడా పెట్టేసి నడవడానికి వీల్లేకుండా వ్యవహరిస్తున్నారు. ఎంవీపీ కాలనీలో ఫుట్‌పాత్‌ల ఆనవాళ్లు లేకుండా వాటిపైనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఇప్పుడు సీతమ్మధారలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనక గేటు మార్గంలో కొత్త కొత్త దుకాణాలు పెడుతున్నారు. జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు మాత్రం నగరంలో రహదారుల ఆక్రమణలను పట్టించుకోవడం లేదు.

తాబేళ్ల గుడ్లకు కొరవడిన రక్షణ

... 5వ పేజీ తరువాయి

గుడ్లు తినేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ శాఖ తీరంలో ఆర్కే బీచ్, సాగర్‌నగర్, చేపలుప్పాడ, పెదనాగమయ్యపాలెంలలో వెదురు కర్రలతో తాత్కాలికంగా హేచరీస్‌లు ఏర్పాటుచేసి...తీరంలో దొరికిన గుడ్లను అక్కడకు తరలించి రక్షణ కల్పించేవారు. ప్రతి గడిలో ఏ తేదీన ఎన్ని గుడ్లు పాతారో...నమోదు చేస్తుంటారు. ఇందుకు మొత్తం 13 మంది బీచ్ వాచర్స్ పనిచేస్తున్నారు. గతంలో 20 మంది వరకు ఉండేవారు. వీరికి జనవరి నుంచి మే నెల వరకూ...ఐదు నెలలపాటు గౌరవ వేతనం కింద రూ.9,500 చొప్పున ఇస్తున్నారు. వీరు రాత్రి ఎనిమిది నుంచి పది గంటలు, తిరిగి తెల్లవారుజామున మూడు నుంచి ఉదయం ఐదారు గంటల వరకు తీరంలో పర్యటించి తాబేళ్ల గుడ్లు సేకరించి హేచరీస్‌లకు తీసుకువచ్చి అక్కడ ఇసుకలో చిన్నపాటి గొయ్యితీసి భద్రపరుస్తారు. తాబేళ్లు వచ్చిన జాడలను వీరు గుర్తించి అక్కడ గుడ్లు సేకరిస్తారు. గుడ్లు పెట్టిన రెండు, మూడు గంటల్లో హేచరీస్‌కు తీసుకువెళ్లి భద్రపరిస్తే ఫలదీకరణ శాతం ఎక్కువగా ఉంటుంది. తాబేళ్లు 80 నుంచి 150 వరకూ గుడ్లు పెడుతుంటాయి. గుడ్ల రక్షణకు వెదురు కర్రలతో హేచరీస్ నిర్మించాలి. గత ఏడాది నాలుగుచోట్ల హేచరీల నిర్మాణానికి రూ.నాలుగు లక్షలు వ్యయం చేశారు. అప్పట్లో పనిచేసిన అధికారులు రూ.లక్ష డ్రాచేసుకుని కాంట్రాక్టర్లకు ఇవ్వలేదు. మిగిలిన రూ.మూడు లక్షల బిల్లులు ఇంతవరకూ మంజూరుచేయలేదు. దీంతో ఈ ఏడాది ఒక్క సాగర్‌నగర్‌లోనే హేచరీ ఏర్పాటు చేశారు. ఫిషింగ్ హార్బర్ నుంచి పెదనాగమయ్యపాలెం వరకు తీరంలో తాబేళ్ల గుడ్లు సేకరించి సాగర్‌నగర్ హేచరీస్‌కు తరలించాల్సి వస్తోంది. ఇందుకు బీచ్ వాచర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు. గత ఏడాది పనిచేసిన ఐదు నెలలకుగాను మూడు నెలల గౌరవ వేతనం రెండు రోజుల క్రితం ఇచ్చారు. రెండు నెలల వేతనం పెండింగ్‌లో పెట్టారు. నెలకు ఇచ్చేది రూ.9,500. . అదీ ఏడాది తరువాత ఇస్తున్నారని బీచ్ వాచర్స్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

దాతలే ఆధారం

సముద్ర తాబేళ్ల రక్షణకు అవసరమైన హేచరీల నిర్మాణం, బీచ్ వాచర్స్‌కు వేతనాలు, ఇతర ఖర్చుల కోసం ప్రతి ఏడాదీ అటవీ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతుంటారు. గతంలో కొద్దోగొప్పో మంజూరుచేసేవారు. తరువాత ఏమైందో గానీ ప్రతిపాదనలు పంపినా నిధులు రాకపోవడంతో స్థానికంగా దాతల నుంచి సమీకరిస్తున్నారు. గత ఏడాది వరకు ఎన్టీపీసీ నిధులు సమకూర్చేది. ఈ ఏడాది చెన్నైకు చెందిన ట్రీ ఫౌండేషన్ నిధులు ఇవ్వడానికి ముందుకువచ్చింది.

ఉక్కు కార్మికుల జీతాలు చెల్లించరా?

జగదాంబ కూడలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉక్కు కార్మికులకు ఐదు నెలలుగా బకాయి పడిన వేతనాలను తక్షణమే చెల్లించాలని సిటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు. శనివారం సిటు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతనాలు అందక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. గత ఏడాది బోనస్, ఇంటి అద్దె, ఆర్జిత సెలవుల మొత్తాలు చెల్లించకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. నిరుడు ఏప్రిల్ 1 నుంచి యాజమాన్యం కరెంట్ బిల్లులను ఒక్కసారిగా 16 రెట్లు పెంచడం అన్యాయమన్నారు. కార్మికులకు యూనిఫారం కూడా సమకూర్చడం లేదని, ఆసుపత్రిలో వైద్యులు, మందులు లేవని విమర్శించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఉద్యమ బాట పట్టడంతో కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తోందని ఆరోపించారు. కర్మాగారానికి ముడిసరుకు రాకుండా ఆటంకాలు కల్పిస్తోందని విమర్శించారు. ఇటీవల ప్రకటించిన ప్యాకేజీ నిధులు ఉక్కు నిర్వహణకు వినియోగించాలని హితవు పలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిటు నేత నరసింగరావు

స్కీమ్ వర్కర్ల హామీ మరిచారా?

జగదాంబ కూడలి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి):అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, వీవోఏ ఆర్పీ స్కూల్ ఆయాలు తదితర ప్రభుత్వ స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచాలని సిటు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి డిమాండ్ చేశారు. శనివారం సిటు కార్యాలయంలో స్కీమ్ వర్కర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాక ముందు వీరికి వేతనాల పెంపుతోపాటు గత ప్రభుత్వ హయాంలో సమ్మె కాలానికి వేతనాలు చెల్లిస్తామంటూ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా హామీ నెరవేర్చలేదని విమర్శించారు. రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిటు రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మణి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటలక్ష్మి, ఆశా యూనియన్ అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు.







భూలోకమాంబకు ప్రత్యేక పూజలు

వేపగుంట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అప్పన్నపాలెం పరిసర ప్రాంతాల ఆరాధ్య దైవం భూలోకమాంబ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం పూజాది క్యాక్రమాలను నిర్వహించాక భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రతిష్ఠకు సహకరించిన వారిని కమిటీ సభ్యులు సత్కరించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. సాయంత్రం పరస నిర్వహించారు.

లక్ష్మీదేవి బ్రహ్మోత్సవాలు

మల్కాపురం: స్థానిక వెంకన్నపాలెంలో జరుగుతున్న లక్ష్మీదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి పల్లకీసేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని వెంకన్నపాలెంలో గల శ్రీమురళీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నవనీత హారతి, చందన అలంకరణ దర్శనం, తులసీదళ పుష్పార్చన చేశాక సుదర్శన హోమం, తదితర పూజాది కార్యక్రమాలను చేపట్టారు. వాసుదేవ అన్నమయ్య సంకీర్తన సంస్థ వ్యవస్థాపకులు నీలాతి వెంకటగుణవతి ఆధ్వర్యంలో అమ్మవారిని పురవీధుల్లో పల్లకీలో ఊరేగించారు.

దుర్గామల్లీశ్వరాలయ వార్షికోత్సవం

వేపగుంట: గ్రేటర్ 94వ వార్డు పరిధి నాయుడుతోట కృష్ణానగర్ గుడివీధిలో ఉన్న దుర్గామల్లీశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భీష్మ ఏకాదశి సందర్భంగా పూజలు, అర్చనలతో పాటు దుర్గామల్లీశ్వరస్వామి కల్యాణాన్ని జరిపారు. సాయంత్రం తిరువీధి ఉత్సవంలో భాగంగా ఉత్సవ విగ్రహాలను రథంలో అధిష్ఠింపజేసి ఊరేగించారు.

'ఆలయ దర్శనం చేసుకోవాలి'

పెందుర్తి: ప్రతిఒక్కరూ ఉదయాన్నే ఆలయ దర్శనం చేసుకుంటు ఎంతో మంచిదని 97వ వార్డు కార్పొరేటర్ శేనాపతి వసంత శంకరరావు అన్నారు. వార్డు పరిధి శ్రమశక్తినగర్‌లో గల శ్రీపార్వతీ సమేత ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభానికి దాతల సహకారంతో సమకూర్చిన ఇత్తడి కవచాన్ని శనివారం ఆమె ఆవిష్కరించారు. శిల్పి అప్పలరాజును సత్కరించారు. ప్రధాన అర్చకుడు శ్రీకాంత్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **తండేల్:** జగదాంబ, సంగం, కామేశ్వరి, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ(కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ),
- **భవానీ వార్డ్:** జగదాంబ, రమాదేవి
- **మదగజరాజ:** జగదాంబ, వెంకటేశ్వర-1, సౌజన్య (గోపాలపట్నం), శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా),
- **సంక్రాంతికి వస్తున్నాం:** శారద, మెలోడి, జగదాంబ, కిన్నెర, కాంతి, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్:** శరత్, శ్రీకన్య, కిన్నెర, సుకన్య, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్:** మెలోడి, సంగం, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), కన్యకాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 13, వంకాయలు (తెలుపు) 16, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 42, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 42, బీరకాయలు 50, ఆనపకాయ12, కాలీఫ్లవర్ 12, క్యాబేజి 12, క్యారెట్ 26 దొండకాయలు 32, బంగాళదుంపలు 17, అరటికాయ 7, మునక్కాడలు (కిలో) 80, అల్లం 40, బరబాటి 30, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 62, బద్దచిక్కుడు 26, దోసకాయలు 22, వెల్లుల్లి 170, కొబ్బరికాయ 25, బీన్స్ (పెన్సిల్) 40, కీరదోస 26, కాప్సికమ్ 40, పొట్లకాయ 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 38, కంద 56, దేముడుచిక్కుడు 28, గోరు చిక్కుడు 28, కూరపెండలం 26, బ్రకోలి 55, నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 20, మామిడి అల్లం 46, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	460
విజయనగరం	464
శ్రీకాకుళం	464

చికెన్ ధరలు

బ్రాయ్లర్	
రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190

పేపర్ కవర్లకు పెరిగిన డిమాండ్

- కిలో కాగితపు కవర్లు రూ.60.. అయినా లభ్యం కాని వైనం
- విజయనగరం జిల్లాలో కొనుగోలు చేసి తెస్తున్నామంటున్న వ్యాపారులు
- ప్లాస్టిక్ కవర్ల నిషేధం పటిష్ఠంగా అమలవుతుండడమే కారణం
- విస్తర్లు తయారుచేసే ఆకులకూ గిరాకీ





గోపాలపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధం నగరంలో కొనసాగుతున్న నేపథ్యంలో ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేసే చిరు వర్తకుల నుంచి కిరాణా దుకాణాలు నిర్వహించే వ్యాపారుల వరకు అందరూ పేపర్ (కాగితపు) కవర్ల కోసం పరుగులు పెడుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం వరకూ న్యూస్ పేపర్లను వినియోగించి సంప్రదాయ పద్ధతిలో తయారుచేసే పేపర్ కవర్లను చాలా దుకాణాల్లో వినియోగించేవారు. దీంతో అప్పట్లో నగరంలో అక్కడక్కడ ఈ కాగితపు కవర్లు తయారుచేసి ఉపాధి పొందే వర్తకులు కూడా ఉండేవారు. అయితే ప్లాస్టిక్ కవర్లు కాగితపు సంచుల కంటే తక్కువ ధరకు లభించడంతో వ్యాపారులందరూ పేపర్ కవర్ల వినియోగాన్ని మానేశారు. ఈ కారణంగా వాటిని తయారు చేసేవారు కూడా కనుమరుగయ్యారు. తాజాగా ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై నిషేధం పటిష్ఠంగా అమలు చేస్తుండడంతో వ్యాపారులందరూ మళ్లీ పేపర్ కవర్ల కోసం పరుగులు పెడుతున్నారు.

కాగితపు కవర్లకు పెరిగిన డిమాండ్

రోడ్డు పక్కన బజ్జీలు, పకోడీలు అమ్మే ఫుట్‌పాత్ వర్తకుల నుంచి పచారీ సామాన్లు విక్రయించే వ్యాపారుల వరకు అందరికీ సంచులు అవసరమే. తమవద్ద కొనుగోలు చేసే ఆహార దినుసులను ప్యాకింగ్ చేయడానికి ప్రతి వర్తకుడు పాలిథీన్ సంచులు వినియోగించేవాడు. ప్రస్తుతం వాటిని నిషేధించడంతో వాటి స్థానంలో పేపర్ కవర్లను వర్తకులు వినియోగిస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా ఈ కాగితపు కవర్లు తయారు చేసేవారు మాత్రం ప్రస్తుతం నగరంలో కనుమరుగవ్వడంతో వాటికి భారీగా డిమాండ్ ఏర్పడింది. నగరంలోని పలువురు వర్తకులు కాగితపు కవర్ల కోసం పొరుగు జిల్లాకు పోతున్నారంటే వాటికి ఎంతగా డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. చాలామంది విజయనగరం జిల్లాలో కాగితపు కవర్లను కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకువస్తున్నారు. కిలో పేపర్ కవర్లు రూ.60 వరకు ధర పలుకుతున్నప్పటికీ లభ్యం కావడం కష్టతరంగా ఉంటుందని పలువురు వ్యాపారులు చెబుతున్నారు.

విస్తరాకులు తయారుచేసే ఆకులకూ గిరాకీ..

ఇప్పటివరకు ప్లాస్టిక్ కవర్లను వినియోగించి ప్యాకింగ్ చేసే పలువురు వర్తకులు విస్తరాకుల తయారీకి వినియోగించే ఆకులు కొనుగోలు చేసి ప్యాకింగ్‌లు చేస్తున్నారు. దీంతో ఈ ఆకులకు కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. ఒకప్పుడు పెద్దగా డిమాండ్ లేని ఈ ఆకులకు ప్రస్తుతం మార్కెట్‌లో గిరాకీ నెలకొంది. ఏజెన్సీ ప్రాంతాల్లో లభించే ఈ ఆకులను ప్రస్తుతం నగరంలోని వర్తకులు పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకుంటున్నారు. అరకు, పాడేరు, చింతపల్లి ప్రాంతాల నుంచి ఈ ఆకులను దిగుమతి చేసుకుంటున్నారు. ప్రస్తుతం నగరంలో కిలో ఆకులను రూ.80కు విక్రయిస్తున్నారు.



ఏజెన్సీ ప్రాంతం నుంచి దిగుమతి చేసుకున్న ఆకులు

వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు



రవినగర్‌లో పూజలందుకున్న కల్యాణ వేంకటేశ్వరుడు

ఎన్.ఎ.డి.జంక్షన్/వేపగుంట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఇందులో భాగంగా నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై ఉన్న కల్యాణ వేంకటేశ్వరాలయంలో శ్రీవారికి అర్చకులు శ్రీనివాస స్వామి తులసీదళాలతో సహస్రనామార్చన, 108 పసిడి పుష్పాలతో అష్టోత్తరనామాలతో స్వర్ణ పుష్పార్చన చేశారు. సామూహిక విష్ణుసహస్రనామ పారాయణంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే 90వ వార్డు విమాన్‌నగర్‌లో వైకుంఠ వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి శ్రీవారిని దర్శించుకున్నారు.

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. వేదపండితులు వేంకటేశ్వరస్వామిని పంచామృతాలతో అభిషేకించాక తోమాలసేవ చేశారు. సాయంత్రం ఆలయంలో ఏర్పాటు చేసిన వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని అధిష్ఠంపజేసి వేదపండితులు భక్తులచే సామూహిక భగవద్గీత పారాయణాన్ని పఠించారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలతో సహస్రనామార్చన చేయగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పరిధి కొండయ్యవలస భక్తాంజనేయస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని నూతన వస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించగా, అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో హోమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు బి.అప్పారావు, బి.శ్రీను, బి.ఫైడిరాజు, పట్టా రామఅప్పారావు, వి.వెంకటరమణ, ఐఆర్‌సీహెచ్, అప్పారావు, గణేశ్, కన్నారావు, వరహాలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



గరుడాద్రిపై శ్రీవారు

పెదగంట్యాడ: గ్రేటర్ 65వ వార్డు పరిధి గరుడాద్రిపై వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి తులసి మాలలతో పూజలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి శ్రీవారిని దర్శించుకున్నారు, మధ్యాహ్నం అన్న సమారాధనను గాజువాక సీఐ ఎ.పార్థసారథి ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, తదితరులు పాల్గొన్నారు. అలాగే హెచ్‌బీ కాలనీలోని వైభవ వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకాలు, పూజలు జరిపారు. సంగీత మాధురి వ్యవస్థాపకులు అద్దంకి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం సంగీత మాధురి సంస్థ సభ్యులు అన్నమయ్య సంకీర్తనలను ఆల పించారు. సంస్థకు విశిష్ట సేవలందించిన పెదగంట్యాడ శాఖా గ్రంథాలయ విశ్రాంత అధికారిణి బి.అమ్మాజీకి, గాయని ఎస్.కృష్ణవేణిలకు ప్రశంసాపత్రాలను అందజేశారు.



ఎస్టీబీఎల్‌లో ఉభయ దేవేరులతో వేంకటేశ్వరస్వామి

ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం

గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయం చరిత్రాత్మకమైనదని గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ఈ మేరకు శనివారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో విజ యోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చేసిన అభివృద్ధిని ప్రజలు విశ్వసించారని, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రధాని మోదీ పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీనివాస్, బొండా యల్లాజీరావు, నాగేశ్వరరావు, ముసలయ్య, రంగనాయకులు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కరణంరెడ్డి నరసింగరావుకు కేక్ తినిపిస్తున్న బీజేపీ నాయకుడు

స్టీల్‌ప్లాంట్‌లో బీజేపీ సంబరాలు..

స్టీల్‌ప్లాంటుకు భారీ ప్యాకేజీని ప్రకటించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవటం గర్వించదగ్గ విషయమని బీజేపీ మీడియా కో-ఆర్డినేటర్ వెన్నా శ్రీరామ్మూర్తి అన్నారు. టౌన్‌షిప్‌లో జరిగిన సంబరాల్లో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో పీఎం మోదీ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

59వ వార్డులో..

మల్కాపురం: ఢిల్లీలో బీజేపీ విజయం సాధించడం పట్ల 59వ వార్డు పరిధి గాజువాక ఆర్టీసీ డిపో వద్ద పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పోలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. బీజేపీ జెండాలు పట్టుకుని జిందాబాద్.. జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.విజయ్‌బాబు, కె.గురుమూర్తి, ఎల్.రామకృష్ణ, జి.సతీశ్, రవి, టి.సతీశ్, బీడీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్‌లో..

పెందుర్తి-రూరల్: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుజాతనగర్‌లోని కార్యాలయం వద్ద సంబరాలు చేసుకున్నారు. కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ వార్డు అధ్యక్షుడు సతీశ్, నాయకులు శ్రీకాంత్, బి.గురునాథ్, కె.వెంకటసంతోశ్, ప్రసాద్, చిరంజీవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రనగర్ చెరువును పరిశీలించిన రెవెన్యూ అధికారులు

అసాంఘిక కార్యకలాపాలపై ఆరా..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గోపాలపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): 'అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా చంద్రనగర్ చెరువు' శీర్షికతో శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు చెరువు గట్టుపై ఉన్న ఖాళీ షెడ్లను గోపాలపట్నం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. చెరువు గట్టుపై ఓ ప్రాంతంలో మందుబాబులు మద్యం సేవించిన ఆనవాళ్లు ఉండడంతో గోపాలపట్నం పోలీసులకు సమాచారం అందించారు. భవిష్యత్తులో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు ఇక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని గోపాలపట్నం పోలీసులను రెవెన్యూ అధికారులు కోరారు.

12న మాఘ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మాఘ పౌర్ణమి సందర్భంగా స్టీల్‌ప్లాంట్ వేంకటేశ్వర ఆలయంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఈ నెల 12వ తేదీ సాయంత్రం ప్రారంభించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొనవలసిందిగా కోరారు.

ఘనంగా విష్ణు సహస్రనామ జయంతి

అగనంపూడి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79వ వార్డు పరిధి అగనంపూడి బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం విష్ణుసహస్రనామ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పారాయణం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ఆర్గనైజర్ చిత్తా రామారావు, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.




వెంకట రామరాజు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

సామాజిక సేవ వెల కట్టలేనిది

వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు

గాజువాక, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవ వెల కట్టలేనిదని, ప్రతి మనిషి తన జీవితంలో ఏదో ఒక సేవ చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొంది చిరస్థాయిగా నిలుస్తారని వసుధ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ మంతెన వెంకటరామరాజు అన్నారు. గాజువాకలో జిల్లా మానవత సంస్థ ప్రతినిధుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే సంకల్పంతోనే స్థాపించిన సంస్థ ద్వారా నిత్యం పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు. తన ఆస్తిని ఇద్దరు కుమారులతో పాటు ఫౌండేషన్‌కు సగ భాగం కేటాయించానని, భవిష్యత్తు తరాలకు కూడా ఇదే విధంగా సేవ చేస్తామన్నారు. పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాము ముందుకు సాగుతున్నామన్నారు. అనంతరం వెంకటరామరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. మానవత సంస్థ జిల్లా అధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాశీవిశ్వనాథరాజు, కె.మురళీకృష్ణ, ఎస్.నారాయణ, అచ్యుతరావు, బి.సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.



పెందుర్తి పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడలి

పాత పీహెచ్‌సీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి

- రిక్వెస్ట్ స్టాప్‌లున్నా పట్టించుకోని సిబ్బంది
- రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్న ప్రయాణికులు

పెందుర్తి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) కూడలి వద్ద ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడి ఆస్పత్రి కూడలి సమీపంలో అనేక కాలనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రశాంతినగర్, పులగాలిపాలెం, నరవవానిపాలెం ఇలా పలు కాలనీలకు ఈ కూడలి నుంచే రాకపోకలు సాగించాలి. పెందుర్తి, పులగాలిపాలెం రోడ్డులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉంది. ఈ కళాశాలకు నిత్యం 200 మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ రిక్వెస్ట్ బస్టాప్ ఉన్నా బస్‌లు నిలపకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడినుంచి అధికసంఖ్యలో ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు నగరానికి నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో పెందుర్తి జంక్షన్‌కు లేదా స్థానిక కళాశాల బస్టాప్‌లకు వెళ్లాల్సివస్తోంది, ఈ బస్టాప్‌లు దూరం కావడంతో ఆటోలను ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడుతోందని, డబ్బు, సమయం వృథా అవుతున్నాయని వాపోతున్నారు. పీహెచ్‌సీ సమీపంలో కాలనీలు ఏర్పడడంతో జనాభా పెరిగింది. వారి రాకపోకలకు అనుగుణంగా బస్సులు నిలుపుదల చేయాలని కోరుతున్నారు.

షిప్‌యార్డు మాజీ ఉద్యోగుల సొసైటీ

కార్మికులను ఆదుకోవాలని గణబాబుకు వినతి

మల్కాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): షిప్‌యార్డు మాజీ ఉద్యోగుల సొసైటీ కార్మికులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పి.గణబాబును సొసైటీ ప్రతినిధులు శనివారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తామంతా షిప్‌యార్డులో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పిల్లలమని, తామంతా 40 ఏళ్లుగా షిప్‌యార్డునే నమ్ముకుని బతుకుతున్నామన్నారు. ఇప్పటివరకు సంస్థలో వర్క్ ఆర్డర్‌పై పని చేస్తున్నామని, అయితే తాజాగా హెచ్‌ఎస్‌ఎల్ యాజమాన్యం వర్క్ ఆర్డర్ కాకుండా సర్వీస్ కాంట్రాక్ట్ మాత్రమే ఇస్తామని చెబుతుందని.. ఇలాగైతే తాము నష్టపోతామని ఎమ్మెల్యేకు వివరించారు. వర్క్ ఆర్డర్‌పైనే తాము పని చేసేలా యాజమాన్యంతో చర్చించవలసిందిగా గణబాబుకు విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ అంశంపై షిప్‌యార్డు యాజమాన్యంతో చర్చలు జరుపుతానని వారికి వివరించారు.

పిల్లలను ఒత్తిడికి గురి చేయవద్దు

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు తమ తల్లిదండ్రులు చేదోడు వాదోడుగా ఉంటూ వారు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా చూడాలని బార్క్ సీనియర్ సైంటిస్టు ఎంవీ సత్యనారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సృష్టి వరల్డ్ స్కూల్‌లో లిటరరీ ఫెస్ట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పిల్లలకు నచ్చిన విద్యావకాశాలను అందించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ఈడీ కంభంపాటి మేఘన, నేవీ స్కూల్ ప్రిన్సిపాల్ పారుల్‌కుమార్, రెడ్డిస్ లేబొరేటరీస్ ఆపరేషనల్ హెడ్ నీలేశ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

AJC CLASSIFIEDS

DANCE CLASSES

★ **Home Tutions** for Western Dance, Weight Loss Programs and Personal Physical Fitness Training will be taken. Contact : 8822681025
AJV_231043

CHANGE OF NAME

I, **NAGIREDDY NAGALAKSHMI** (Old Name), D/o. Nagireddy Baburao, R/o. D.No.2-45, Kodavatipudi Village, Kotauratla Mandal, Anakapalli Dist. After my marriage change my name from **NAGIREDDY NAGALAKSHMI** (Old Name) to **BAGUDU NAGALAKSHMI** (New Name). Henceforth I am being called as **BAGUDU NAGALAKSHMI** (New Name), W/o. Thataji for all purposes.

CHANGE OF NAME

★ I, **HUSNARA BEGUM** (Old Name), W/o. Abdul Rasool, R/o. 11-38-21, Azeemabad, Gajuwaka, Visakhapatnam. Change my name from **HUSNARA BEGUM** (Old Name) to **HUSNARA BEGAM** (New Name). Henceforth I am being called as **HUSNARA BEGAM** (New Name) for all purposes.
AJV_231071

CHANGE OF NAME

★ I, **GUNDU RAJALAKSHMI** (Old Name), W/o. Gundu Kukkuteswara Rao, R/o. 9-2-51, Kathulagudem, Pithapuram, Kakinada. Change my name from **GUNDU RAJALAKSHMI** (Old Name) to **GUNDU RAJYA LAKSHMI** (New Name). Henceforth I am being called as **GUNDU RAJYA LAKSHMI** (New Name) for all purposes.
AJV_231072

CHANGE OF NAME

★ I, **GUNDU KUKKUTESWARAO** (Old Name), S/o. Gundu Venkata Ramarao, R/o. 9-2-51, Kathulagudem, Pithapuram, Kakinada. Change my name from **GUNDU KUKKUTESWARAO** (Old Name) to **GUNDU KUKKUTESWARA RAO** (New Name). Henceforth I am being called as **GUNDU KUKKUTESWARA RAO** (New Name) for all purposes.
AJV_231073

CHANGE OF NAME

★ I, **KAPUGANTI MURALI KRISHNA** (Old Name), S/o. Kapuganti Surya Prakasa Rao, R/o. 9-20-10, Lakshmi Nagar, Anakapalli. Change my name from **KAPUGANTI MURALI KRISHNA** (Old Name) to **KAPUGANTI MURALI** (New Name). Henceforth I am being called as **KAPUGANTI MURALI** (New Name) for all purposes.
AJV_231074

LEASE / RENT

★ 7 షాప్స్ ఫర్ రెంట్ ఇన్ రామమూర్తి శెట్టి కాంప్లెక్స్ నియర్ పెరుగు బజార్ జంక్షన్, అనకాపల్లి టౌన్, 1 షాప్ - 13x9.5 స్క్వేర్ ఫీట్ ఫేసింగ్ మెయిన్ రోడ్, 1 షాప్ - 13x12 స్క్వేర్ ఫీట్ ఫేసింగ్ పప్పుల వీధి, 5 షాప్స్ 13x12 స్క్వేర్ ఫీట్ ఈచ్. ఫర్ డిటెయిల్స్ కాంటాక్ట్ : 9840941980. కార్తీక్.జి
AJV_205248

For Advertisement Contact :
9963231176
9966165093

WANTED

Wanted a Male Receptionist for 99 Mindfit Doctors office. Requires good communication skills in Telugu and English. Come directly on Sunday 9th, February.
9398576467, 6281085308

PLOTS FOR SALE

★ 4 లక్షల 40 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్స్ @ అనకాపల్లి & దేవరాపల్లి గేటెడ్ కమ్యూనిటీ, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్. ఫోన్ : 88852 87788
AJV_205227

★ సువర్ణ అవకాశము.. VMRDA అప్రూవ్డ్ Plots కొత్తవలస, అయినాడలో అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలవు. Cont: 7995406518.
AJV_205225

★ **VUDA Plot** - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km **Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930.**
AJV_205228

LAND FOR SALE

★ **70 cents mango garden** for sale near alamanda & nearly 2 acrs mango garden complete fence power borewell submersible pump, permanent shed for dairy farm for sale ph: 98483 72035
AJV_205247

నటీనటులు కావలెను

★ నూతన నటీనటులకు అవకాశం. హీరో, హీరోయిన్స్, క్యారెక్టర్ ఆర్టిస్టులు మరియు టెక్నీషియన్స్ కావలెను. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి : 9394738004
AJV_231075

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పిల్లల్లో మానసిక సమస్యలు!

గతంతో పోలిస్తే గణనీయంగా పెరుగుదల

- మూడు నుంచి పద్దెనిమిదేళ్ల మధ్య వారిలో అటెన్షన్ డిఫెక్ట్ హైపరాక్టివ్ డిజార్డర్, ఇంటలెక్చువల్ డెవలప్‌మెంట్ డిజబులిటీ, స్కిజో ఫ్రీనియా, యాంగ్జయిటీ, డిప్రెషన్
- నగరంలోని మానసిక వైద్యశాలకు నెలకు 400 మంది రాక
- తల్లిదండ్రులు సకాలంలో గుర్తిస్తే చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చునంటున్న వైద్యులు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"మా అబ్బాయి చెప్పిన మాట వినడం లేదు. హైపర్‌గా రియాక్ట్ అవుతున్నాడు. గట్టిగా చెబితే ఇంట్లో నుంచి పారిపోతున్నాడు. ఇంటి నుంచి ఎప్పుడు వెళతాడో, తిరిగి ఎప్పుడు వస్తాడో తెలియదు. ఏదైనా గట్టిగా చెబితే చనిపోతానని బెదిరిస్తున్నాడు"...ఇదీ 13 ఏళ్ల బాలుడిని తీసుకుని పెదవాల్తేరులోని ప్రభుత్వ మానసిక వైద్యశాలకు వచ్చిన తల్లిదండ్రుల ఆవేదన.

గతంతో పోలిస్తే పిల్లల్లో మానసిక సమస్యలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల్లో మాన సిక సమస్యలు ఉన్నట్టు గుర్తించలేక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. సకాలంలో గుర్తించి చికిత్స అందించగలిగితే సాధారణ స్థితికి తీసుకురావచ్చు నంటున్నారు. పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తున్న మానసిక సమస్యల్లో ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్, అటెన్షన్ డిఫెక్ట్ హైపరాక్టివ్ డిజార్డర్, ఇంట లెక్చువల్ డెవలప్‌మెంట్ డిజబులిటీ, స్కిజో ఫ్రీనియా, యాంగ్జయిటీ, డిప్రెషన్ వంటివి ఉంటున్నట్టు వైద్యులు చెబుతున్నారు.

భారీగా కేసులు

పెదవాల్తేరులోని మానసిక వైద్యశాలలో పిల్లల కోసం ప్రత్యేకంగా విభాగాన్ని (చైల్డ్ సైకియాట్రిక్) ఏర్పాటుచేశారు. గడిచిన ఏడాది అక్టోబరులో 403 కేసులు నమోదు కాగా, వారిలో 29 మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని వైద్యం అందించారు. అలాగే నవంబరులో 452 మంది ఓపీకి రాగా...33 మందిని, డిసెంబరులో 416 మంది ఓపీ సేవలకు రాగా 27 మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని వైద్యం అందించినట్టు అధికారులు వెల్లడించారు.



మూడో సంవత్సరం నుంచి..

మూడేళ్ల నుంచి 18 ఏళ్లలోపు వయసున్న వారు ఆస్పత్రికి వస్తున్నారు. ఎనిమిదేళ్లలోపు చిన్నారుల్లో ఆటిజం, అటెన్షన్ డిఫెక్ట్ హైపరాక్టివ్ డిజార్డర్ వంటి సమస్యలు ఉంటున్నాయి. కొందరిలో ఇంటలెక్చువల్ డెవలప్‌మెంట్ డిజబులిటీ ఉంటోంది. ఆటిజంతో బాధపడే చిన్నారులు ఒకే పనిచేస్తుంటారు. ఒకే వస్తువుతో ఆడడం, నోటిలో వేళ్లు పెట్టుకుంటూ ఉండడం, సరిగా మాట్లాడలేకపోవడం, మరో పనివైపు దృష్టిసారించకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. వీరికి బిహేవియరల్ థెరపీ అందిస్తారు. అవసరమైన వారికి మందులు ఇస్తారు. అటెన్షన్ డిఫెక్ట్ హైపరాక్టివ్ డిజార్డర్‌లో పిల్లలు పరిధికి మించి వేగంగా ఉంటారు. ఒక చోట స్థిరంగా ఉండరు. చెప్పిన మాట వినరు. దీనివల్ల ప్రమాదాలకు గురవుతుంటారు. బయటకు వెళ్లినప్పుడు ఒక్కసారిగా ఎటో ఒకవైపు పరిగెట్టి



వెళ్లిపోవడం, పైకి ఎక్కి దూకడం వంటివి చేస్తుంటారు. ఇంటలెక్చువల్ డెవలప్‌మెంట్ డిజబులిటీ అంటే బుద్ధిమాంద్యంతో బాధపడుతుంటారు. వీరి వయసు పెరిగినా తల్లిదండ్రులపైనే ఆధారపడుతుంటారు. వీరికి కొన్ని థెరపీలు ఇవ్వడం ద్వారా సాధారణ స్థితికి తీసుకువస్తారు. కాండక్ట్ డిస్టర్బన్స్ కేసులు కూడా అధికంగానే వస్తున్నాయి. ఇవి ఎనిమిది నుంచి 18 ఏళ్లలోపు వారిలో అధికం. ప్రవర్తన ఇబ్బందిగా ఉంటుంది. క్రమశిక్షణతో ఉండరు. ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తారు. ప్రతిరోజూ గొడవలు తెస్తారు. దాడులకు పాల్పడడం, జంతువులకు హాని చేసే గుణాన్ని కలిగి ఉంటారు. వీరిలో క్రిమినల్ అంశాలు ఉంటాయి. సకాలంలో గుర్తించి కౌన్సెలింగ్, మందులు, థెరపీ ఇవ్వడం ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చు.



ఇవి కూడా..

స్కిజోఫ్రీనియా కేసులు కూడా వెలుగుచూస్తున్నాయి. ఈ సమస్యతో బాధపడే చిన్నారులు అనుమానాలు, అపోహలతో బాధ పడుతుంటారు. ఫిర్యాదుల పరంపర ఉంటుంది. అమ్మాయిలు అయితే నచ్చని వారిపై లైంగికంగా వేధిస్తున్నారని, అబ్బాయిలు అయితే కొడుతున్నారని ఫిర్యాదులు చేస్తారు. ఏదో జరిగిపోతున్నట్టు భ్రమిస్తారు. మరి కొందరు యాంగ్జైటీ, డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. ఈ సమస్యలతో బాధపడే చిన్నారుల్లో గుండె వేగంగా కొట్టుకోవడం, టెన్షన్ పడడం, కాన్ఫిడెన్స్ లెవెల్స్ తగ్గడం, డల్‌గా ఉండడం, చనిపోవాలన్న ఆలోచనలు రావడం, స్కూల్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపించకపోవడం, చదువు, నిద్ర, ఆహారంపై ఆసక్తి చూపించకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

నిర్లక్ష్యం చేయకూడదు

పిల్లల్లో ప్రవర్తన సరిగా లేకపోవడం, ఏకాంతంగా ఉండడం, విచారంగా ఉండడం, ఆత్రుత, తీవ్రస్థాయిలో స్పందన, అతిగా గాడ్జెట్స్‌గా వినియోగించడం, పరధ్యానంగా ఉండడం, ఆందోళన, భయం, చెప్పిన మాట వినకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే మానసిక వైద్య నిపుణులను సంప్రతించాలని సూచిస్తున్నారు.

సమస్యలను బట్టి వైద్య సేవలు అందిస్తాం



పిల్లల్లోనూ మానసిక సమస్యలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. కొందరు తల్లిండ్రులు చిన్నప్పటి నుంచి గారాబం చేయడం వల్ల కూడా పిల్లలు కొన్ని రకాల సమస్యల బారిన పడేందుకు కారణమవుతోంది. పిల్లల్లో వచ్చే మానసిక సమస్యలను గుర్తించి చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా ఓపీ నిర్వహిస్తున్నాం. సమస్యను బట్టి మందులు అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు కొన్ని థెరపీలు చేయిస్తున్నాం. కొన్ని చిన్న సమస్యలుగానే కనిపిస్తాయి. వాటికి సకాలంలో వైద్యం అందించకపోతే తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తాయి. కాబట్టి, పిల్లలు వ్యవహారశైలిని నిశితంగా గమనించాలి. భిన్నంగా కనిపిస్తే మాత్రం అప్రమత్తం కావాలి.

- డాక్టర్ రామిరెడ్డి, ప్రభుత్వ మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్

గడువులోగా లక్ష్యం చేరుకోవాలి

- సబ్ రిజిస్ట్రార్లతో నిర్వహించిన సమావేశంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ హరినారాయణన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను సాధించే దిశగా సబ్ రిజిస్ట్రార్లు కృషిచేయాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ హరినారాయణన్ సూచించారు. బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లోని డీఐజీ కార్యాలయంలో శనివారం ఆయన విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డీఐజీ బాలకృష్ణ రెండు జిల్లాల్లోని కార్యాలయాల ఆదాయం, సిబ్బంది, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఐజీ పలు సందేహాలు వ్యక్తంచేసి సంబంధిత సబ్ రిజిస్ట్రార్ల నుంచి సమాధానాలు రాబట్టారు. ఆర్థిక సంవత్సరం ఇంకో రెండు నెలల్లో ముగియనుందని, లక్ష్యం చేరుకోవడానికి పెరిగిన భూముల విలువలు కొంత వరకూ తోడ్పడతాయన్నారు. బిల్డర్లతో సమావేశాలు ఏర్పాటుచేసుకొని పెండింగ్ రిజిస్ట్రేషన్లు ఏమైనా ఉంటే గడువులోగా పూర్తిచేయాలని సూచించారు. కోర్టు కేసులకు అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరగాలని ఆదేశించారు. సమావేశంలో విశాఖ జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మన్మథరావులు పాల్గొన్నారు.

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. సూర్యోదయం నుంచే కొండదిగువ తొలిపావంచా వద్ద, స్వామివారి వరాహ పుష్కరిణి వద్ద భక్తుల సందడి నెలకొంది. పుష్కరిణిలో స్నానాలు చేసిన పలువురు భక్తులు సమీపంలోని భైరవస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి పలువురు మెట్ల మార్గం, రోడ్డు మార్గం గుండా సింహగిరికి చేరుకున్నారు. శనివారానికి తోడు భీష్మ ఏకాదశి కావడంతో అప్పన్న దర్శనానికి వచ్చిన భక్తులతో సింహగిరి పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దీంతో అధికారులు రాజగోపుర ప్రవేశాలను పూర్తిగా నిషేధించారు. కాగా ఇక్కడి లిఫ్ట్ మొరాయించడంతో వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు స్వామివారిని దర్శించేందుకు ఇబ్బందులు పడ్డారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో శనివారం ఒక్కరోజే అప్పన్న స్వామి ఖజానాకు సుమారు రూ.37.81లక్షల ఆదాయం సమకూరింది. ఇందులో సింహభాగం అతిశీఘ్ర దర్శనం రూ.300, శీఘ్ర దర్శనం రూ.100 టికెట్ల విక్రయాల ద్వారా రూ.21.74 లక్షలు, లడ్డూ, పులిహోర ప్రసాదాల అమ్మకాల ద్వారా రూ.11.23 లక్షలు, తలనీలాల టికెట్ల ద్వారా రూ.2.42లక్షలు ఇతర అన్ని విభాగాల ద్వారా మొత్తం రూ.37,81,112 ఆదాయం వచ్చినట్టు ఆలయ రికార్డులు ధ్రువీకరిస్తున్నాయి.



ఆలయంలో భక్తజన సందోహం

విశాఖ ఆర్చ్ బిషప్‌గా ఉడుముల బాల



ఉడుముల బాల

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌గా బిషప్ ఉడుముల బాలను పోప్ ఫ్రాన్సిస్ నియమించారు. ఈయన ప్రస్తుతం వరంగల్ బిషప్‌గా ఉన్నారు. విశాఖపట్నం ఆర్చ్‌బిషప్‌గా ఉన్న మల్లవరపు ప్రకాశ్ గత ఏడాది పదవీ విరమణ చేయడంతో తాత్కాలికంగా ఏలూరు ఆర్చ్ బిషప్ పోలిమేర జయరావు బాధ్యతలు నిర్వహించారు. విశాఖ ఆర్చ్‌బిషప్ పరిధిలో ఉమ్మడి విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఆర్‌సీఎం చర్చిలు, పాఠశాలలు, ఇతర సంస్థలు ఉంటాయి. కాగా తెలంగాణలోని స్టేషన్ ఘనాపూర్‌కు చెందిన బాల 1970 ఫిబ్రవరి 20న ప్రీస్ట్‌గా బాధ్యతలు స్వీకరించారు. రోమ్‌లోని అల్ఫోనియా అకాడమీ నుంచి మోరల్ థియాలజీలో డాక్టరేట్ చేసిన బాల తరువాత హైదరాబాద్‌లోని సెయింట్ జాన్స్ రీజనల్ అకాడమీలో ఆచార్యునిగా, రెక్టార్‌గా సేవలు అందించారు. తరువాత బెంగళూరులో కొంతకాలం పనిచేసి, 2013లో వరంగల్ బిషప్‌గా నియమితులయ్యారు.

కేంద్ర కారాగారంలో 250 సీసీ కెమెరాలు

- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

ఆరిలోవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశాఖ కేంద్ర కారాగారంలో 250 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జైళ్ల శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర జైళ్ల శాఖకు పంపుతామని జైలు సూపరింటెండెంట్ మహేష్‌బాబు తెలిపారు. ప్రస్తుతం సెంట్రల్ జైల్లో 53 సీసీ కెమెరాలు ఉండగా వాటిలో 45 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయన్నారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు తీసుకునే నాటికి కేవలం 9 సీసీ కెమెరాలు మాత్రమే పనిచేసేవని, తక్షణం మరమ్మతులు చేయించగా ప్రస్తుతం పనిచేస్తున్న వాటి సంఖ్య 45కి చేరిందన్నారు. మరో 250 కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా జైలు మొత్తం పూర్తిస్థాయి నిఘా నీడలో ఉంటుందన్నారు.

జింక మృతదేహానికి పూర్తికాని పోస్టుమార్టం



ఆటోలోనే ఉంచిన జింక మృతదేహం

ఆరిలోవ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కుక్కల దాడిలో శుక్రవారం సాయంత్రం ఎండాడ సమీపంలో మృత్యువాత పడిన జింకకు ఇప్పటికీ పోస్టుమార్టం పూర్తికాలేదు. ఈ జింక మృతదేహాన్ని కంబాలకొండల పార్కులో ఒక ఆటోలో ఉంచి, దానిపై గోనె సంచులు కప్పి, ఎవరికీ కనిపించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. జింక మృతదేహానికి పోస్టుమార్టం చేసి, ఖననం చేయాల్సిన అధికారులు ఆ దిశగా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. దీనిపై కంబాలకొండ అధికారులను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఎవరూ అందుబాటులోకి రాలేదు.

కిరండూల్ రైళ్లు దంతెవాడ వరకే

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): విశాఖ-కిరండూల్ మధ్య రాకపోకలు సాగిస్తున్న రైళ్ల గమ్యాలను భద్రతా కారణాల దృష్ట్యా కుదించి విశాఖ-దంతెవాడ మధ్య నడిచే విధంగా చర్యలు చేపట్టామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనేపథ్యంలో విశాఖ-కిరండూల్ పాసింజర్ రైలు (58501) ఈ నెల 9 నుంచి 11 వరకు విశాఖ నుంచి దంతెవాడ వరకు, తిరుగు ప్రయాణంలో రైలు (58502) ఈ నెల 10 నుంచి 12 వరకు దంతెవాడ నుంచి విశాఖకు నడుస్తాయని పేర్కొన్నారు. విశాఖ-కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్ రైలు (18514) ఈ నెల 11 వరకు విశాఖ నుంచి దంతెవాడ వరకు, తిరుగు ప్రయాణంలో ఇదే రైలు (18513) ఈ నెల 9 నుంచి 12 వరకు దంతెవాడ నుంచి విశాఖకు నడుస్తాయని తెలిపారు. ఈ రైళ్లకు దంతెవాడ, కిరండూల్ మధ్య రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశామన్నారు.

ఉపాధి కూలీలకు 'ఉన్నతి'

- ఎంపికైన వారికి వివిధ కోర్సుల్లో 90 రోజుల శిక్షణ

పద్మనాభం రూరల్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం వేతనదారులకు ఉన్నతి పథకం కింద ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కూలీల కుటుంబాల్లో ఉన్న వారికి వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోనుంది. గత ఏడాది 100 రోజులు పనిదినాలు పూర్తిచేసుకున్న కూలీలంతా ఈ పథకానికి అర్హులుగా పేర్కొంది. పదో తరగతి ఉత్తీర్ణులైన వేతనదారులు లేదా వారి పిల్లలకు కుటుంబపోషణకు ఉపయోగపడే వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వారు చేరవచ్చు. విద్యార్హతను బట్టి ఏ రంగంలో శిక్షణ అవసరమో ఎంపిక చేసుకోవచ్చు. ఈ మేరకు అధికారులు వేతనదారుల వివరాలు సేకరించే పనిలో పడ్డారు.

శిక్షణకు ఎంపికైన ఉపాధి కూలీలు లేదా వారి పిల్లలకు 31 రంగాలకు సంబంధించి 215 కోర్సుల్లో 90 రోజుల శిక్షణ ఇస్తారు. ఈ కాలంలో రోజుకు రూ.300 చొప్పున అందిస్తారు. కుట్టు, ఎంబ్రాయిడరీ, ఎలక్ట్రిక్, డ్రైవింగ్, ప్లంబింగ్ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తారు. జిల్లాలో సుమారు మూడులక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులు ఉన్నాయి. వారంతా ఉపాధి పనులు చేస్తున్నారు. అయితే 100 రోజుల పనిదినాలు పూర్తిచేసుకున్న కుటుంబాల వివరాలను సేకరిస్తున్నామని, ఎంపిక చేసిన జాబితాను స్కిల్ డెవలప్‌మెంట్ శాఖకు అందిస్తామని డ్వామా అధికారులు తెలిపారు.

గిఫ్ట్ డీడ్‌లకు త్వరలో టీడీఆర్‌లు

- ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో రహదారుల కోసం సొంత స్థలాలను గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చిన యజమానులకు త్వరలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్ (టీడీఆర్)లు అందుతాయని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరంలో ఎవరైనా రహదారి పక్కన భవన నిర్మాణం చేపట్టాలని జీవీఎంసీకి దరఖాస్తు చేస్తే, రహదారి విస్తరణ కోసం కనీసం 10 శాతానికి తక్కువ లేకుండా భూమిని గిఫ్ట్ డీడ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఉదాహరణకు ఓ వ్యక్తి వేయి గజాల స్థలంలో నిర్మాణానికి దరఖాస్తు చేస్తే అందులో వంద గజాలు రహదారి విస్తరణకు వదిలేసి, మిగిలిన స్థలంలోనే నిర్మాణానికి అనుమతులు ఇస్తున్నారన్నారు. ఆ వంద గజాలకు జీవీఎంసీ పేరిట గిఫ్ట్ డీడ్ తీసుకుంటున్నారన్నారు. అయితే ఇలాంటి సందర్భాల్లో ఆ భూమి విలువకు సరిపడా టీడీఆర్‌లు ఇవ్వాల్సి ఉందన్నారు. వాటికోసం భవన యజమానులు ప్రశ్నిస్తూ అక్కడ రహదారిని విస్తరించినపుడు ఇస్తామని సమాధానం ఇచ్చి తప్పించుకుంటున్నారన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన వారికి, భారీగా లంచాలు ఇచ్చేవారికి రహదారులు నిర్మించకపోయినా ముందే టీడీఆర్‌లు ఇస్తున్నారని, సామాన్య, మధ్య తరగతుల వారికి ఇవ్వడం లేదన్నారు. ఈ విషయాన్ని తాను మంత్రి లోకేశ్, పురపాలక శాఖా మంత్రి నారాయణల దృష్టికి తీసుకెళ్లగా స్పందించి వెంట వెంటనే టీడీఆర్‌లు ఇవ్వాలని పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులకు ఆదేశించారన్నారు. ఇకపై ఎవరి దగ్గరైనా జీవీఎంసీ రహదారి కోసం గిఫ్ట్ డీడ్ తీసుకుంటే.. వెంటనే టీడీఆర్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు ఇవ్వని టీడీఆర్‌లు కూడా త్వరలోనే ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు.

కేంద్ర బడ్జెట్‌పై బుల్లయ్య కళాశాలలో ప్రముఖుల చర్చ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ కె.సి. రెడ్డి

సీతంపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): లంకపల్లి బుల్లయ్య కళాశాలలో సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ (సిడర్), బుల్లయ్య కళాశాల అధ్యాపక బృందంతో కేంద్ర బడ్జెట్ 2025-26పై చర్చా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో ఏయూ మాజీ రెక్టార్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, నాగార్జున వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్, ఆర్‌జీయూకేటీ మాజీ వీసీ ప్రొఫెసర్ కె.సి.రెడ్డి, విక్రమ సింహపురి వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ ఆర్.సుదర్శనరావు, బుల్లయ్య కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ పర్యవేక్షణలో ఆదాయ పన్ను చిక్కులు, ఆర్థిక వృద్ధి, విదేశీ వాణిజ్యం. సమాఖ్య ఆర్థికం, వాణిజ్య పరిశ్రమ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు సహా బడ్జెట్‌లోని వివిధ అంశాలపై లోతుగా చర్చించారు. కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తు సవాళ్లు, నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకతపైనా చర్చించారు. బడ్జెట్‌లో పర్యావరణ స్థితిస్థాపకతకు సమగ్ర విధానం లేదని, వాతావరణ మార్పులను తగ్గించడానికి చొరవ తీసుకునేలా తగిన కేటాయింపులు లేవని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా.కేఏల్ పాల్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాశాంతి అధ్యక్షుడు కేఏ పాల్

సిరిపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని, లేదంటే ఈవీఎంల ట్యాంపరింగ్‌తో బీజేపీయే అధికారంలో కొనసాగుతుందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా.కేఏల్ పాల్ అన్నారు. డా.కేఏల్ పాల్ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై వారం క్రితమే క్రేజీవాల్ ఇంట్లో తాను వాస్తవాలను వివరించానన్నారు. బీజేపీ అధికారంలోకి రావడంతోనే కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, జైన్‌ను జైల్లో పెడతారన్నారు. ప్రధానమంత్రి రేసులో ఉన్న అగ్ర నేతలను బెదిరించి, వారిని రాజకీయాలకు దూరం చేయడంలో మోదీ సక్సెస్ అవుతున్నారన్నారు. ఎన్నికల్లో మోదీ ఇచ్చిన పది వాగ్దానాలు ఇప్పటికీ అమలు లకాలేదన్నారు. మోస్ట్ పవర్ ఫుల్ లీడర్ చంద్రబాబునాయుడు మోదీ పాట పాడడం ప్రమాదకరమన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చినా రాష్ట్రం అప్పులు పెరగడం తప్ప ఎలాంటి ప్రయోజనమూ ఉండదన్నారు. దేశంలో ఎన్నికలు జరిగిన రోజే ఫలితాలు వెలువడాలని, లేదంటే భవిష్యత్తు ఉండదన్నారు. అమెరికాలోని భారతీయులను బలవంతంగా తరలిస్తున్నారని ఈ విషయంలో బాధితులకు అండగా ఉంటానన్నారు. ఇప్పటికే కేఏల్ పాల్ వెబ్‌సైట్ ద్వారా వారి సమస్యలను తీర్చేందుకు తన టీమ్ కృషి చేస్తోందన్నారు. పవన్ ప్యాకేజీ స్టార్‌గా మిగిలిపోకూడదని కోరుతున్నానన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.02.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.02.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) మెస్సర్స్ హై పవర్ ఎలివేటర్స్ ప్రై. లి., డి.నెం. 39-3-24/1, 48 బస్ రోడ్డు, మసీదు దగ్గర, మురళీనగర్, విశాఖపట్నం-530007. 2). డా॥ మొహమ్మద్ ఇస్మాయిల్, తండ్రి: కె.ఎస్.ఎమ్. గని (లేటు), డి.నెం. 3-66, సిరిగూడ నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045 మరియు 3) శ్రీ మొహమ్మద్ జియాఉద్దీన్, తండ్రి: శ్రీ ఎమ్.డి.నూరుద్దీన్, డి.నెం. 21-44-4, నౌరోజీ రోడ్డు, హోరీజన్ ఎన్‌క్లేవ్, పండిమెట్ట జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-535002. 4). శ్రీమతి మొహమ్మద్ రోషిని, భర్త: మొహమ్మద్ ఇస్మాయిల్, డి.నెం. 3-66, సిరిగూడ నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045, 5). మొహమ్మద్ అమీనా (హామీదారు/తనఖాదారు తేది. 15.08.20న మరణించినారు) ప్రాతినిధ్యం వహిస్తున్న వారి చట్టపరవారసులు: 1) మొహమ్మద్ సయ్యద్ మొహమ్మద్ (లేటు మొహమ్మద్ అమీన యొక్క భర్త), ఎస్.నెం. 60A, డి.నెం 6-59, బిఆర్‌టిఎస్ రోడ్డు దగ్గర, ప్రశాంతి నగర్, వేపగుంట, విశాఖపట్నం-530047, 2) మొహమ్మద్ ముభాషిరా (లేటు మొహమ్మద్ అమీన యొక్క కుమార్తె), ఎస్.నెం. 60A, డి.నెం. 6-59, బిఆర్‌టిఎస్ రోడ్డు దగ్గర, ప్రశాంతి నగర్, వేపగుంట, విశాఖపట్నం-530047.
బకాయి మొత్తం: తేది. 31.12.2024 నాటికి బకాయి రూ. 8,86,16,851.00 (అక్షరాల ఎనిమిది కోట్ల ఎనభై ఆరు లక్షల పదహారు వేల ఎనిమిది వందల యాభై ఒకటి రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
(ద్వారకానగర్ ఎస్ఆర్ఓ, రిజిస్టర్డ్ పార్టీషియన్ డీడ్ నెం. 4550/2014, తేది. 22.12.2014, ద్వారకానగర్ ఎస్ఆర్ఓ, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 3836/2017 తేది. 01.08.2017 మరియు ద్వారకానగర్ ఎస్ఆర్ఓ 3838/2017 తేది. 01.08.2017): విశాఖపట్నం, జి.వి.ఎమ్.సి. కాటిచెట్లపాలెం, వార్డు నెం. 32, ముస్లిం కాటిచెట్లపాలెం ఏరియా, కొండపర్తి గ్రామము యొక్క డి.నెం.45-3-9 మరియు సర్వే నెం. 44/2 భాగము వద్ద, మహ్మద్ జియాఉద్దీన్, తండ్రి: ఎమ్.డి. నూరుద్దీన్ గారికి చెందిన 1176 చ॥గ॥ (184 చ॥గ॥ + 592 చ॥గ॥ + 200 చ॥గ॥ + 200 చ॥గ॥) విస్తీర్ణం గల ఖాళీ భూమి. డీడ్ ప్రకారం హద్దులు: షెడ్యూల్ - ఎ: విస్తీర్ణం 184 చ.గ.లు: ఉత్తరం: బి షెడ్యూల్ ఆస్తి, దక్షిణం: శ్రీ అచ్చయ్య నాయుడుకు చెందిన ఆస్తి, తూర్పు: అబ్దుల్ అజీజ్‌కు చెందిన ఆస్తి, పశ్చిమం: షేక్ అన్వార్‌వలీకి చెందిన ఆస్తి. షెడ్యూల్-బి: విస్తీర్ణం 592 చ.గ.లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: షెడ్యూల్-సి ఆస్తి, తూర్పు: ఇతరుల ఆస్తి, పశ్చిమం: మహమ్మద్ ఇస్హాక్ ఆస్తి, షెడ్యూల్-సి: విస్తీర్ణం 200 చ॥గ॥, ఉత్తరం: షెడ్యూల్-సి ఆస్తి, దక్షిణం: షెడ్యూల్-ఎ ఆస్తి, తూర్పు: అబ్దుల్ అజీజ్ ఆస్తి, పశ్చిమం: షేక్ అన్వార్‌వలీకి చెందిన ఆస్తి, షెడ్యూల్-డి: విస్తీర్ణం 200 చ॥గ॥, ఉత్తరం: షెడ్యూల్ డి ఆస్తి, దక్షిణం: షెడ్యూల్ బి ఆస్తి, తూర్పు: అబ్దుల్ అజీజ్ ఆస్తి, పశ్చిమం: షేక్ అన్వార్‌వలీకి చెందిన ఆస్తి. కో ఆర్డినేట్స్: 17.441620N, 83.174420E
రిజర్వు ధర: రూ. 2,67,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 26,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3,00,000/-

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) M/s. JMR ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం. 2) శ్రీ కొణతాల అప్పలనాయుడు, తండ్రి: లేటు సూరిరాజు, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. 3) పార్టనర్: శ్రీమతి గంగుల రోహిణి, భర్త: రమేష్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. 4) M/s. జయకృష్ణ స్టీల్స్, ప్రొప్రయిటర్: శ్రీ కొణతాల అప్పలనాయుడు, డి.నెం 26-8-63, రాజారామ్ మోహన్‌రాయ్ రోడ్డు, వెలంపేట, మున్సిపల్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం-530001. బకాయి మొత్తం: తేది. 31.12.2024 నాటికి రూ. 5,55,43,518.00 (అక్షరాల ఐదు కోట్ల యాభై ఐదు లక్షల నలభై మూడు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
(భీమునిపట్నం ఎస్ఆర్ఓ, రిజిస్టర్డు సేల్‌డీడ్ నెం.2177/2011 తేది. 06.07.2011) : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, కుమ్మరిపాలెం గ్రామం, జిరాయితీ పట్టా నెం. 05, సర్వే నెం. 48/2లో M/s. జయకృష్ణ స్టీల్స్, ప్రొప్రయిటర్: శ్రీ కొణతాల అప్పలనాయుడు పేరునగల 3388 చ॥గ॥ (డాక్యుమెంట్ ప్రకారం), వాస్తవంగా 3080 చ॥గ॥ ఖాళీ స్థలం. ఆస్తికి హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) ఉత్తరం: కసకాల సన్యాసమ్మ భూమి మరియు జేమ్స్ బాకో భూమి, దక్షిణం: కొండ్రపెంటయ్య భూమి మరియు గవర్నమెంట్ భూమి, తూర్పు: బొర్ర అప్పారావు భూమి మరియు మెయిన్ రోడ్డుకు వెళ్లే రోడ్డు కొరకు విడిచిపెట్టిన ఉత్తరంవైపు టి. శ్రీనివాసరావు భూమి, పడమర: కాగుపాటి రమల లక్ష్మి భూమి. కో ఆర్డినేట్స్: 17.892055N,83.429762E
రిజర్వు ధర: రూ. 1,06,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,20,000/-

3 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). మొహమ్మద్ ఇస్మాయిల్, తండ్రి: కె.ఎస్.ఎమ్. గని, డి.నెం. 3-66, సిరిగుడి నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045, 2వ చిరునామా: మొహమ్మద్ ఇస్మాయిల్, తండ్రి: కె.ఎస్.ఎమ్. గని, డి.నెం 6-59, ప్రశాంతి నగర్, వేపగుంట, విశాఖపట్నం-530047 మరియు సహ అభ్యర్థి:- (1). శ్రీమతి రోషిని మొహమ్మద్, డి.నెం. 3-66, సిరిగుడి నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045. (2). మొహమ్మద్ అలీ, తండ్రి: కె.ఎస్.ఎమ్. గని, డి.నెం. 3-66, సిరిగుడి నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045.
బకాయి మొత్తం: తేది.31.12.2024 నాటికి బకాయి రూ.2,04,31,792.00/- (అక్షరాల రెండు కోట్ల నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల తొంభై రెండు రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం-530007, జివిఎమ్‌సి, యండాడ, సిరిగుడి నగర్, ఎండాడ గ్రామం, వార్డు నెం. 6, పట్టా నెం. 248, 387, ఎస్.నెం. 46/5, 48/1, డి.నెం. 3-66, ఆమోదించబడిన ప్లాన్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ 1733 చ॥అ॥, 1వ అంతస్తు 1733 చ॥అ॥, 2వ అంతస్తు 256 చ॥అ॥ మరియు భౌతిక పరిశీలన ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ 1733 చ॥అ॥, 1వ అంతస్తు 1733 చ॥అ॥, 2వ అంతస్తు 650 చ॥అ॥ కలిగి మొత్తం 363 చ॥గ॥ స్థలంలోని జి+2 అంతస్తుల రెసిడెన్షియల్ బిల్డింగ్ మొహమ్మద్ ఇస్మాయిల్, తండ్రి: లేటు కె.ఎస్.ఎమ్. గని మరియు మొహమ్మద్ అలీ, తండ్రి: లేటు కె.ఎస్.ఎమ్. గని పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం స్థలానికి హద్దులు & కొలతలు: ఉత్తరం: ఎమ్. విజయ కృష్ణ మరియు రవిచంద్ర ఇల్లు -53.00 అ॥, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు-52.00అ॥, తూర్పు: వల్లూరి రమేష్ స్థలం - 63.40అ॥, పడమర: 20అ॥ వెడల్పు రోడ్డు-61.00అ॥. కో ఆర్డినేట్స్: 17.463930N,83.213050E
రిజర్వు ధర: రూ. 2,01,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 20,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,10,000/-

4 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). శ్రీ వెంకట రమణ చావ, తండ్రి: ఎం. సత్యనారాయణ, ఇంటి నెం.: 38-39-14/8/6, బాపూజీ నగర్, లక్ష్మీ నరసింహ థియేటర్ దగ్గర, 104 ఏరియా, విశాఖపట్నం. 2) శ్రీమతి కె. సాయి అలేఖ్య, తండ్రి: ఎం. సత్యనారాయణ, ఇంటి నెం.: 38-39-14/8/6, బాపూజీ నగర్, లక్ష్మీ నరసింహ థియేటర్ దగ్గర, 104 ఏరియా, విశాఖపట్నం. బకాయి మొత్తం: తేది.31.12.2024 నాటికి బకాయి రూ.29,61,009.00/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా మరియు మధురవాడ సబ్-రిజిస్ట్రేషన్, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం రూరల్ మండలం, ఐక్కన్నపాలెం గ్రామం, సర్వేనెం. 64/4, 31/12A, 63/9B, 63/12, 61/13, యల్.పి నెం.17/2003 ద్వారా ఉడా ఆమోదించిన లేఅవుట్ "వాయుపుత్రానగర్", ప్లాట్ నెం 25, మొత్తం 556.90 చ॥గ॥ స్థలంలో 69.60 చ॥గ॥ లేదా 58.18 చ॥మీ॥ వాటాతో "రాపిడ్స్ జ్యూయల్", 3వ అంతస్తులో 1700 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ కారు పార్కింగ్ కలిగిన ఆర్‌సిసి ఫ్లాట్ నెం. 402. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం 26 స్థలం, దక్షిణం : ఇతరుల స్థలం, పడమర : ప్లాట్ నెం 24 స్థలం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 45,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,50,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 45,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తారట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్ పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.
తేది : 04-02-2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా